# అగ్రనేత

తెలుగు దిన పత్రిక

TELTEL/2015/66279

రంగారెడ్డి | సంపుటి: 09 సంచిక :113 | ఎడిటర్ : ఉప్పుగల్ల సంతోష్ కుమార్ | తేది: గురువారం 27-06-2024 | పేజీలు:4 వెల: 2.00


## ఈ నెల 29న కొండగట్టుకు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

హైదరాబాద్,ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలంగాణ పర్యటన ఫిక్సయ్యింది. ఈ నెల 29న ఆయన కొండగట్టుకు రానున్నారు. శనివారం నాడు ఉదయం కొండగట్టు ఆంజనేయ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రస్తుతం పవన్ కల్యాణ్ వారాహి అమ్మవారి దీక్షలో ఉన్నారు. 11 రోజుల పాటు కొనసాగనున్న ఈ దీక్షలో భాగంగా ఆయన కేవలం పండ్లు, ద్రవహారం మాత్రమే తీసుకోనున్నారు. వారాహి దీక్షలో భాగంగానే పవన్ కల్యాణ్ తమ ఇలవేల్పు అయిన ఆంజనేయ స్వామిని దర్శించుకోనున్నారు.ఏపీ డిప్యూటీ సీఎం హోదాలో ఆయన కొండగట్టుకు రావడం ఇదే తొలిసారి. గతంలో ఏపీ ఎన్నికల ప్రచారానికి ముందు కూడా కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయానికి వచ్చారు. తన ఎన్నికల ప్రచార రథమైన వారాహికి ఇక్కడే పూజలు చేశారు. అనంతరం తన వారాహి విజయ యాత్రను కొనసాగించారు. ఇటీవల జరిగిన ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో విజయ దుంధుబి మోగించారు. ప్రభుత్వం అధికారంలో రావడంలో కీలక పాత్ర పోషించారు.కొండగట్టు అంజన్న దర్శనం అనంతరం పవన్ కల్యాణ్ తన సొంత

## లోక్ సభ స్పీకర్ గా మళ్లీ ఓంబిర్లానే...



న్యూఢిల్లీ, లోక్ సభ స్పీకర్ ఎవరన్న ఉత్కంఠకు తెరపడింది. సభలో సంఖ్యాబలం కలిగిన ఎన్డీఏ కూటమి లోక్ సభ స్పీకర్ ఎన్నికల్లో గెలిచింది. మాజీ స్పీకర్ ఓం బిర్లాకే మరోసారి సభను నడిపే అవకాశం దక్కింది. ప్రతిపక్ష ఇండియా అభ్యర్థి కె.సురేష్ ఓటమి కూటమి పాలయ్యారు. లోక్ సభ స్పీకర్ పదవి అధికార పార్టీకి దక్కడం ఆనవాయితీ. వారికి సంఖ్యాబలం వుంటుంది కాబట్టి ప్రతిపక్షాలు పోటీలో నిలిచేవి కాదు. కాబట్టి స్పీకర్ ఎన్నిక ఏకగ్రీవంగా జరుగుతుండేది... ఇది లోక్ సభ సాంప్రదాయంగా మారిపోయింది. ఇలా ఎప్పటిలాగే స్పీకర్ పదవిని ఏకగ్రీవం కోసం ఎన్డిఏ ప్రభుత్వం ప్రయత్నించింది. కానీ ఇండియా పోటీకే మొగ్గుచూపింది... తమ అభ్యర్థిని బరిలోకి దింపింది. దీంతో అర్ధశతాబ్దం తర్వాత లోక్ సభ స్పీకర్ పదవికి ఎన్నికలు జరిగాయి.మంగళవారం ఓం బిర్లాను స్పీకర్ గా ప్రతిపాదిస్తూ మోదీ, కేంద్ర మంత్రులు అమిత్ షా, జెపి నడ్డాలతో పాటు ఎన్డీఏ మిత్రపక్ష పార్టీల నాయకులు నామినేషన్ దాఖలు చేశారు. ఇక కేరళ ఎంపీ సురేష్ కోసం ఇండియా కూటమి నాయకులు నామినేషన్ దాఖలు చేసారు. దీంతో ఎన్నికలు అనివార్యం అయ్యాయి. దీంతో ఇవాళ సీక్రెట్ బ్యాలట్ ద్వారా ఎన్నిక జరిగింది... లోక్ సభ ఎంపీలంతా ఓటుహక్కును వినియోగించుకున్నారు. అయితే సభలో ఎన్డీఏకే మెజారిటీ వ 50శాతానికి పైగా ఓట్లతో ఓబిర్ల విజయం సాధించారు. 18వ లోక్ సభ స్పీకర్ గా మళ్లీ ఓం బిర్లానే నియమించాలన్న ఎన్డీఏ ప్రతిపాదనను ముందు ఇండియా కూటమి అంగీకరించింది. కానీ డిప్యూటీ స్పీకర్ పదవిని ఇండియా కూటమి కోరింది. ఇందుకు ఎన్డిఏ కూటమి ఒప్పుకో స్పీకర్ ఏకగ్రీవానికి ప్రతిపక్షాలు కూడా అంగీకరించలేదు. తమ అభ్యర్థిని బరిలోకి దింపడంతో ఏకగ్రీవ సాంప్రదాయానికి తెరపడి స్పీకర్ ఎన్నిక జరిగింది. స్వాతంత్ర్య భారతదేశంలో ఇప్పటివరకు కేవలం రెండుసార్లు మాత్రమే లోక్ సభ స్పీకర్ పదవికి ఎన్నికలు జరిగాయి. 1952లో మొదటి లోక్ సభ స్పీకర్ పదవి ఎన్నికలు జరిగాయి... ఇందులో కాంగ్రెస్ బలపర్చిన జివి మౌలాంకర్ విజయం సాధించి తొలి స్పీకర్ గా మారారు. ఆ తర్వాత 1976లో మరోసారి స్పీకర్ పదవికి ఎన్నికలు జరిగాయి. ఇందులో జనసంఘ్, కాంగ్రెస్ పార్టీలు పోటీపడ్డాయి... చివరకు కాంగ్రెస్ విజయం సాధించింది. ఆ తర్వాత మళ్లీ ఎప్పుడూ స్పీకర్ పదవికోసం ఎన్నికలు జరగలేదు... అధికార, ప్రతిపక్షాలు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం సాంప్రదాయంగా మారింది. కానీ ఇప్పుడు మూడోసారి లోక్ సభ స్పీకర్ పదవికి ఎన్నికలు జరిగాయి.

## రేవంత్ గేర్ మార్చాల్సిన టైం వచ్చింది..

హైదరాబాద్,ఏమీ లేని చోట ఆముదం చెట్టు మహా వృక్షంగా కనిపిస్తుందన్న సామెతకు తగ్గట్లు.. ముఖ్యమంత్రిగా వ్యవహరిస్తూ అయితే ప్రగతిభవన్.. లేదంటే ఫామ్ హౌస్ కు మాత్రమే పరిమితమయ్యే గులాబీ బాస్ కేసీఆర్ ను పదేళ్ల పాటు చూసిన తర్వాత తెలంగాణ ప్రజలకు బోర్ కొట్టకుండా ఎందుకు ఉంటుంది? కష్టం వచ్చినా.. నష్టం కలిగినా.. పట్టని పాలకుడి పట్ల ప్రజలకు.. అందునా చైతన్యం నిండుగా ఉండే తెలంగాణ ప్రజలు తిరస్కరించటంలో పెద్ద ఆశ్చర్యం ఏమీ లేదు. కేసీఆర్ తప్పుల్ని బాగా స్టడీ చేసి.. ఆయనపై యుద్ధం చేసిన రేవంత్ రెడ్డి లాంటి వారికి ఏం చేయాలన్న దాని కంటే ఏం చేయకూడదన్న విషయంపై క్లారిటీ ఉంటుంది.ముఖ్యమంత్రి హోదాలో రేవంత్ మొదటి రెండు నెలలు మెరుపులే తప్పించి మరకలు కనిపించవు. పాలనలో కాస్తంత కుదురుకుంటున్నారన్న వేళలోనే సార్వత్రిక ఎన్నికల నోటిఫికేషన్ వచ్చేయటం.. ఫోకస్ మొత్తం ఎన్నికల మీదనే ఉంచాల్సి వచ్చింది. ఎన్నికల తర్వాత బండి గాడిన పడలేదు. అదే సమయంలో ఏపీలో కొత్త ప్రభుత్వం కొలువు తీరటం.. ఎన్నికల ఫలితాలు సంచలనంగా మారటం తెలిసిందే.దీంతో.. ఇప్పుడు తెలుగు ప్రజల చూపు మొత్తం ఆంధ్రప్రదేశ్ మీదనే. గడిచిన ఐదేళ్లలో ఏపీలో ఎలాంటి పరిస్థితులు ఉన్నాయి? ఇప్పుడు చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాక పరిస్థితుల్లో ఎలాంటి మార్పులు రానున్నాయి? అమరావతి సంగతేంటి? జగన్ అండ్ కో ఎలాంటి పరిణామాల్ని ఫేస్ చేయనున్నారు? లాంటి ఎన్నో ఆసక్తికర అంశాలు చర్చకు వస్తున్న పరిస్థితి. దీనికి తోడు పాలనలో మాంచి అనుభవం ఉన్న చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు పాలనారథం ఎంత వేగంగా పరుగులు తీస్తుందన్న విషయం.. ఆయన ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయటానికి ముందే పరిస్థితుల్ని సెట్ చేసిన వైనం పలువురిని ఆకట్టుకున్న పరిస్థితి.అదే సమయంలో చంద్రబాబు స్పీడ్ ను.. రేవంత్ పాలన వేగంతో పోల్చి చూసే పరిస్థితి. నిజానికి చంద్రబాబుకు.. రేవంత్ కు పోలిక లేదన్నది నిజమే అయినప్పటికీ.. ఈ గురు శిష్యుల మధ్య పని తీరు పోలిక సామాన్య ప్రజలు చేస్తుంటారు. ఇలాంటప్పుడు రేవంత్



మీద ఒత్తిడి మరింత పెరుగుతోంది. ఎన్నో పరిమితుల మధ్య పని చేయాల్సిన రేవంత్ కు అడుగు తీసి అడుగు వేయటం.. అధికారుల ఎంపిక మొదలు టీంను సెట్ చేసుకునే విషయం వరకు ఆయనకున్న ఇబ్బందులు అన్ని ఇన్ని కావు. వీటిని ఒక కొలిక్కి తెచ్చి.. పాలనలో స్పీడ్ చూపించాల్సిన అవసరం ఉంది.ఇదంతా చెప్పినంత తేలిక కాదు. అందుకే.. పాలనకు సంబంధించి రేవంత్ ఇప్పుడు గేర్ మార్చాల్సిన అవసరం ఉంది. ఇప్పటికే అమరావతి.. దాని చుట్టుపక్కల రియల్ ఎస్టేట్ జోరు పెరగమే కాదు.. అక్కడ ధరలు భారీగా పెరిగిపోతున్న పరిస్థితి. ఇలాంటి వేళ.. హైదరాబాద్ రియల్ ఎస్టేట్ జోరుకు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఇప్పటికే ఆశించినంత మేర రియల్ రంగం లేదన్న మాట వినిపిస్తున్న వేళ.. సీఎం రేవంత్ ఆ అంశంపై మరింత ఫోకస్ పెంచాల్సిన అవసరం ఉంది. ఇప్పటికే చంద్రబాబు జోరుకు తేలిపోతున్న వ్యాఖ్యలు రేవంత్ పైన వినిపిస్తున్నాయి. ఇలాంటి వేళ.. పాలనాపరమైన అంశాలపై మరింత ఫోకస్ పెట్టాల్సిన అవసరం తెలంగాణ సీఎంకు ఉంది.

## రాహుల్‌గాంధీపై గురుతర బాధ్యత

న్యూఢిల్లీ,జూన్26: చాలాకాలం తరవాత పార్లమెంటులో అధికార, విపక్షం గట్టిగా ఉన్నాయి. దాదాపుగా ఇరు పక్షాల బలాబలాలు ఇంచుమించు సమానంగా ఉన్నాయనే చెప్పాలి. ఈ క్రమంలో విపక్షాలు బలంగా ప్రభుత్వాన్ని నిలదీసే అవకాశం ఉంది. లోక్‌సభలో చర్చలకు ప్రభుత్వం అవకాశం ఇవ్వడమే గాకుండా, బాధ్యతాయుంగా సమాధానం ఇవ్వగలగాలి. ఈ క్రమంలో లోక్‌సభలో విపక్ష నేతగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ నియమితులయ్యారు. ఆయనపై ఇప్పుడు గురుతర బాధ్యత ఉంది. ప్రభుత్వం సక్రమ మార్గంలో నడిచేలా ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ సమర్థంగా పనిచేయాలి. ప్రభుత్వం చేసే తప్పుడు పనులను ఎత్తి చూపాలి. దశాబ్ద కాలం తర్వాత మళ్లీ లోక్‌సభలో కాంగ్రెస్ పార్టీకి ప్రధాన ప్రతిపక్ష హోదా దక్కింది. మోదీని దీటుగా ఎదుర్కొనే సమర్థనేత రాహుల్ ఒక్కడేననే అభిప్రాయంతో ఈ నెల 9న జరిగిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ(సీడబ్ల్యూసీ) సమావేశం కూడా విపక్ష నేత విషయంలో ఏకగ్రీవంగా తీర్మానించింది. కాంగ్రెస్ అగ్రనేతల ఒత్తిడితో ప్రధాన ప్రతిపక్ష నేతగా ఉండేందుకు రాహుల్ తన ఆమోదాన్ని ప్రకటించారు. ఆ వెంటనే కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ(సీపీపీ) చైర్‌పర్సన్ సోనియాగాంధీ ప్రొటెం స్పీకర్ భర్తృహరికి రాహుల్‌ను తమ పార్టీ తరఫున ప్రధాన ప్రతిపక్ష నేతగా పేర్కొంటూ లేఖ రాశారు. గడిచిన పదేళ్లుగా లోక్‌సభలో విపక్ష నేత హోదా ఖాళీగా ఉంది. ఏదైనా పార్టీ లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష హోదాను పొందాలంటే.. మొత్తం సీట్లలో 10 శాతం స్థానాల్లో గెలిచి ఉండాలి. ప్రస్తుతం లోక్‌సభలో 543 సీట్లున్నాయి. అంటే.. ప్రధాన ప్రతిపక్ష హోదా దక్కాలంటే 54 సీట్లు తప్పనిసరి. 2014 సార్వత్రిక ఎన్నికల్లో మోదీ ప్రభంజనంతో.. కాంగ్రెస్ 44 సీట్లతో సరిపెట్టుకుంది. 2019లో కూడా కాంగ్రెస్ పార్టీ 52 స్థానాలను దక్కించుకోగా.. ప్రధాన ప్రతిపక్ష హోదాకు రెండు సీట్లు తక్కువ య్యాయి. ఈ సారి 99 మంది ఎంపీలుండడంతో.. కాంగ్రెస్ ప్రతిపక్ష హోదాను దక్కించుకుంది. లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నేతకు ప్రత్యేక సభాహక్కులుంటాయి. లోక్‌సభలో సభ్యులకు సీట్లు, గదుల కేటాయింపులు, అధికారిక పత్రాల సరఫరా, పార్లమెంటరీ కమిటీల నియామకం, సభ రోజువారీ కార్యకలాపాల్లో కీలక పాత్ర పోషిస్తారు. సీబీఐ చీఫ్, చీఫ్ విజిలెన్స్ కమిషనర్, కేంద్ర సమాచార హక్కు కమిషనర్, ఎన్నికల ప్రధాన కమిషనర్, ఇతర కమిషనర్ల నియామకానికి సంబంధించిన ప్యానెళ్లలోనూ ప్రధాన ప్రతిపక్ష నేత సభ్యుడిగా



ఉంటారు. వీటితోపాటు.. లోక్‌సభలో ప్రజల గళాన్ని వినిపించే అవకాశం విపక్ష నేతకు ఎక్కువగా ఉంటుంది. అదే సమయంలో సభలో అనేక అంశాలను చర్చించేందుకు ఎజెండాను సెట్ చేసే అవకావం కూడా వస్తుంది. అనేక అంవాలపై చర్చను ఇప్పుడు రాహుల్ చేపట్టాల్సి ఉంటుంది. అలాగే ప్రభుత్వం కూడా ప్రభుత్వరంగ సంస్థలను తెగనమ్మడం మానుకోవాలి. సంస్థలను బలోపేతం చేస్తూ..నిరుద్యోగ సమస్యలను పరిష్కరించగలగాలి. ఉచిత పథకాల పేరుతో వేలకోట్ల వృధాను అడ్డుకోవాలి. ఉచిత పథకాలపై దేశవ్యాప్త చర్చసాగాలి. అలాగే ఉచితాలతో మన ఆర్థిక వ్యవస్థను దెబ్బతీస్తున్న రాష్ట్రాల ముఖ్యమంత్రులను కట్టడి చేయాలి. విద్వేషాగ్నులు పెచ్చరిల్లేలా విదేశీ గడ్డపై నుంచి వస్తున్న సవాళ్లను ఎదుర్కొనే క్రమంలో ప్రజలు, ప్రతిపక్షాలు కూడా ప్రభుత్వానికి అండగా నిలవాలి. విపక్షాలు ఇక కాశ్మీర్‌పై విమర్శలు కట్టిపెట్టాలి. కలసికట్టుగా ముందుకు సాగాలి. ఆనాటి పాలకుల దూరదృష్టి లోపం కారణంగా మనకు వారసత్వంగా వచ్చిన సకల అవలక్షణాలు ప్రజలను ఇంకా దరిద్రంలోనే ముంచెత్తుతున్న వేళ పాలకులు గతాన్ని నెమరేసుకుని ముందుకు సాగాల్సిన అవసరం ఉంది. ఇంతకాలం ఎక్కడ లోపం ఉందో గుర్తించి అవలోకనం చేసుకోవాలి. జోడో యాత్రల సందర్భంగా రాహుల్ అనేక వర్గాలను కలిశారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ కూడా నిరుద్యోగిత, ధరల పెరుగుదల, మహిళా సమానత్వం, సామాజిక న్యాయంపై హామీలు ఇచ్చింది. ఈ అంశాలపై పార్లమెంట్‌లో గళమెత్తాల్సిన అవరముంది. అది ప్రతిపక్షనేతగా రాహుల్ తన సామర్థ్యాన్ని ప్రదర్శించాలి.

## బ్లాక్ బుక్‌ను మంత్రి పొన్నం ప్రభాకర్ పేరుతోనే మొదలుపెడతా



హైదరాబాద్,మంత్రి పొన్నం ప్రభాకర్, హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి మధ్య ఎన్టీపీసీ ఫ్లైయాష్ వివాదం మరింత ముదురుతోంది. అవినీతి చేయకపోతే ప్రమాణం చేయాలని మంత్రికి సవాలు విసిరిన పాడి కౌశిక్ రెడ్డి.. ఉదయం 11 గంటలకు హైదరాబాద్ ఫిలింనగర్‌లోని వేంకటేశ్వరస్వామి ఆలయానికి చేరుకున్నారు. పొన్నం రాకపోతే తప్పు ఒప్పుకున్నట్లేనని ఈ సందర్భంగా పాడి కౌశిక్ రెడ్డి స్పష్టం చేశారు. రూ.100 కోట్ల కుంభకోణం చేశాడని నిరూపితమైందని అన్నారు. బ్లాక్‌బుక్‌ను మంత్రి పొన్నం ప్రభాకర్ పేరుతోనే మొదలు పెడతానని చెప్పారు. అధికారంలోకి వచ్చాక చర్యలు తీసుకుంటామని చెప్పారు.మంత్రి పొన్నం ప్రభాకర్‌పై హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి విసిరిన ఆరోపణాస్త్రాలు తెలంగాణ పెద్ద దుమారాన్నే సృష్టించాయి. కాంగ్రెస్ హుజూరాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఒడితెల ప్రణవ్ చేసిన ప్రత్యారోపణలపై దీటుగా స్పందించిన ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిని మంగళవారం వీణవంకలోని తన ఇంటిలో పోలీసులు నిర్బందించారు. ఆయన అక్కడే తడివస్త్రాలతో బహిరంగంగా ప్రమాణం చేశారు. ఇటు సింగపూర్‌లో ప్రణవ్‌ను ఇంటి నుంచి బయటకు రాకుండా పోలీసులు అడ్డుకున్నారు. ప్రణవ్ ప్రమాణం చేయడం చెల్పూర్‌కు పెద్దసంఖ్యలో చేరుకున్న కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పోలీసులపై దౌర్జన్యంగా ప్రవర్తించడంతో లాఠీ దెబ్బలు రుచిచూశారు. ఇటు బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావును మానకొండూర్‌లోని తన ఇంటి నుంచి బయటికి రాకుండా పోలీసులు నిర్బందించారు. మూడు గంటలపాటు కొనసాగిన ఈ హైడ్రామా రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది.వీణవంకలోని తన ఇంటి వద్ద తడివస్త్రాలతో మీడియా ముందుకు వచ్చిన కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ.. తాను నమ్ముకున్నస్వామి కందువా, ఆంజనేయ స్వామి చిత్రపటాలను పట్టుకుని ప్రమాణం చేసి చెబుతున్నానని, తాను ఎవరి వద్ద వసూళ్లకు పాల్పడ్డానని చెప్పారు. కాంగ్రెస్ నాయకులు చేసిన ఆరోపణలకు తన నియోజకవర్గ ప్రజలకు జవాబుదారీగా ఉండాలనే ఉద్దేశ్యంతోనే ఈ ప్రమాణం చేస్తున్నానని చెప్పారు. బాధ్యతగల ఎమ్మెల్యేగా చెల్పూర్‌కు లా అండ్ ఆర్డర్ చెప్తే సమస్య కావొద్దని పోలీసులే ఇంట్లోనే ప్రమాణం చేస్తున్నానని చెప్పారు. ఐప్లైయాష్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ రూ. 100 కోట్ల అవినీతికి పాల్పడినట్లు తాను బహిరంగంగానే ఆరోపించినా ఎందుకు స్పం దించలేదని ప్రశ్నించారు. మంత్రికి అవకాశం ఇస్తున్నానని, తనతో కలిసి హైదరాబాద్ అపోలో వెంకటేశ్వరస్వామి గుడికి రావాలని, రూ.100 కోట్ల అవినీతి చేయలేదని నిరూపిస్తే, తాను బహిరంగ క్షమాపణ చెబుతానని స్పష్టం చేశారు.

## ప్రతిపక్ష హోదాపై స్పీకర్‌కు వైఎస్ జగన్ లేఖ..విరుచుకుపడ్డ ఏపీ మంత్రులు

అమరావతి,అసెంబ్లీ తప్పుబడుతూ ఏపీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడికి వైసీపీ అధినేత జగన్ లేఖ రాయడంపై ఏపీ మంత్రులు విరుచుకుపడ్డారు. గత ఐదేళ్లు ప్యాలెస్‌లో కాకుండా ప్రజలతో ఉంటే ఇప్పుడు స్పీకర్‌కు లేఖ రాసే పరిస్థితి వచ్చేది కాదని ఎద్దేవా చేశారు. వైసీపీని జగన్ ఘోరంగా ఓడించినా.. చంద్రబాబు పెద్ద మనసుతో అసెంబ్లీలో గౌరవం కల్పించారని అన్నారు. అర్హత లేకపోయినా సాధారణ ఎమ్మెల్యే అయినప్పటికీ ఆయన వాహనాన్ని అసెంబ్లీ ప్రాంగణంలోకి అందుకే అనుమతించారని తెలిపారు.స్పీకర్‌కు జగన్ లేఖ రాయడం విడ్డూరంగా ఉందని మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. అర్హత లేకపోయినా సాధారణ ఎమ్మెల్యే అయినా సరే జగన్ రెడ్డి వాహనాన్ని అసెంబ్లీ ప్రాంగణంలోకి అనుమతి ఇచ్చారని తెలిపారు. అక్షర ప్రమాణస్వీకారం చేయాల్సిన వైఎస్ జగన్‌ను వైసీపీ నేతల అభ్యర్థన మేరకు ముందే ప్రమాణం చేయించారని మంత్రి అనగాని సత్య ప్రసాద్ అన్నారు. ప్రజలకు ప్రతిపక్ష స్థానం కూడా ఇవ్వకపోయినా టీడీపీ మీద పడి ఏడవడం హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు.జగన్ బెదిరింపు రాజకీయాలకు కాలం చెల్లిందని.. ఇక ప్రజాస్వామ్య పద్ధతిలో రాజకీయాలు చేయాలని మంత్రి గొట్టిపాటి రవికుమార్. అలా చేయకపోతే ఇప్పుడున్న క్రికెట్ టీం కాస్త వాలీబాల్ టీమ్ అవుతుందని కౌంటర్ ఇచ్చారు. ప్రజలు వైసీపీని ఘోరంగా ఓడించినా కూడా.. చంద్రబాబు పెద్ద మనసుతో అసెంబ్లీలో జగన్‌కు గౌరవం ఇచ్చినట్టు గుర్తు చేశారు. అందుకే అర్హత లేకున్నా ఆయనకు అసెంబ్లీలో గౌరవం లభించిందని.. ఆయన వాహనాన్ని లోపలికి అనుమతించారని చెప్పారు.గత ఐదేళ్లు ప్యాలెస్‌లో కాకుండా.. ప్రజలతో ఉంటే ఇప్పుడు స్పీకర్‌కు లేఖ రాయాల్సిన పరిస్థితి జగన్‌కు వచ్చేది కాదని మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. జగన్ సీఎంగా ఉండే అర్హతనే కాదు.. కనీసం ప్రతిపక్ష నేతగా ఉండే అర్హతను కూడా కోల్పోయారని అన్నారు. ప్రజలు అలాంటి తీర్పు ఇచ్చారని.. జగన్ ఇప్పటికైనా తన తప్పులు తెలుసుకోలే



కపోతే భవిష్యత్తులో మరింత నష్టపోవాల్సి ఉంటుందని స్పష్టం చేశారు.

## కళ్యాణ'లక్ష్మి చెక్కుల పంపిణీలో ఆలస్యమెందుకు..?



హైదరాబాద్ : కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీలో ఆలస్యం ఎందుకు చేస్తున్నారని రేవంత్ రెడ్డి సర్కార్‌పై హైకోర్టు తీవ్ర ఆగ్రహం చేసింది. హుజూరాబాద్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను మంత్రి పొన్నం ప్రభాకర్ పంచనివ్వడం లేదు. మంత్రి పొన్నం ప్రభాకర్‌తో అధికారులు చెక్కులు పంపిణీ చేయకుండా ఆపకుండా హైకోర్టులో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు.ఈ నెల 27 వరకు చెక్కులు పంపిణీ చేయాలంటే బౌన్స్ అయ్యే ప్రమాదం ఉందని, త్వరగా పంచడానికి అనుమతులు ఇప్పించాలని కౌశిక్ రెడ్డి కోర్టును అభ్యర్థించారు. చెక్కులను పంపిణీ చేయకుండా ఎందుకు అడ్డుకుంటున్నారని అధికారులను కోర్టు ప్రశ్నించింది. చెక్కుల పంపిణీలో ఎందుకు ఆలస్యమైందో చెప్పాలని అధికారులకు కోర్టు ఆదేశాలు జారీ చేసింది.గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేప'ట్టిన కళ్యాణ'లక్ష్మి, షాదీ ముబార'క్ చెక్కుల పంపిణీలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తున్న సంగ తి తెలిసిందే. కొన్ని నియోజక'వర్గాల్లో ప్రోటోకాల్ నిబంధన'లు ఉల్లంఘించి, స్థానిక ఎమ్మెల్యేలకు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలకు ప్రాధాన్య ఇవ్వకుండా, ఎలాంటి ప'దవుల్లో లేని కాంగ్రెస్ నాయకులు చెక్కులు పంపిణీ చేస్తున్నారు. నిన్న కొడంగల్ నియోజకవర్గంలోని దౌల్తాబాద్‌లో సీఎం రేవంత్ సోదరుడు తిరుపతి రెడ్డి కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన సంగతి తెలిసిందే.

### రైతు సంక్షేమం లక్ష్యంగా కెసిఆర్ రైతుబంధు

హైదరాబాద్,రైతు సంక్షేమమే ధ్యేయంగా కేసీఆర్ విప్లవాత్మక పథకాలు అమలు చేశారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. దేశంలోనే తొలిసారి కేసీఆర్ హయాంలో రైతు బంధు అమలు చేశామన్నారు. ఫార్మర్ ఫస్ట్ అనేది కేవలం నినాదం కాదని, దీనికి కొన్ని విప్లవాత్మక విధానాలు మద్దతుగా నిలిచాయని చెప్పారు. అది కేసీఆర్ ప్రభుత్వం సాధించిన గొప్ప విజయం అని తెలిపారు. కేసీఆర్ ప్రభుత్వంలో రైతు మరణాలు తగ్గడంపై అరవింద్ వారియర్ అనే నెటిజన్ చేసిన ట్వీట్‌కు కేటీఆర్ స్పందించారు. తాము తీసుకొచ్చిన పథకాల గురించి వెల్లడించారు. 70 లక్షల మంది రైతులకు రూ.73 వేల కోట్లు ఖాతాల్లో వేశామన్నారు. ప్రతి రైతుకు రైతు బీమా పేరుతో రూ.5 లక్షల జీవిత బీమా కల్పించామని తెలిపారు. రూ.25 వేల కోట్లతో రుణమాఫీ అమలు చేశామని వెల్లడించారు. 24 గంటల ఉచిత విద్యుత్ అందించామన్నారు.

### లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డ వెల్దండ ఎస్ఐ

నాగర్‌కర్నూల్ (నగర్‌కర్నూల్) ఏర్పాటు వెల్లండ (వెల్దండ) పోలీస్‌స్టేషన్‌కు చెందిన ఎస్ఐ రవికుమార్ లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డాడు. ఓ కేసులో నిందితుడి నుంచి ఎస్సై లంచం అడిగినట్లుగా సమాచారం అందుకున్న ఏసీబీ అధికారులు ఎస్సైని రెడ్ హ్యాండెడ్‌గా దొరకబట్టారు.ఇటీవల కల్వకుర్తికి చెందిన వెంకటేష్ ఇంట్లో జిలెటెన్ స్టిక్స్ పట్టుబడ్డాయి. దీనికి సంబంధించి కేసు నమోదు చేయకుండా ఉండాలంటే రూ.50 వేలు లంచం అందుబాటులోకి వెల్దండ ఎస్సై రవికుమార్ డిమాండ్ చేశాడు. దీంతో వెంకటేశ్ ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. వారి సూచన మేరకు వెంకటేశ్ ఎస్సైకి ఫోన్ చేసి లంచం ఇచ్చేందుకు అంగీకరించాడు.అయితే ఎస్సై నేరుగా మాట్లాడకుండా అతని డ్రైవర్‌తో ఫోన్ చేయించి కాన్ఫరెన్స్‌లో వెంకటేశ్‌తో మాట్లాడాడు. ఎస్సై సూచన మేరకు వెంకటేశ్ పోలీస్‌స్టేషన్‌కు రూ.50 వేలు లంచం ఇస్తుండగా

## సంపాదకీయం

గురువారం 27-06-2024

# నేరాల దారిలో

అసాంఘిక శక్తులను కట్టడిచేసి సమాజంలో శాంతిభద్రతలను పరిరక్షించే ఉదాత్త బాధ్యత పోలీసులది. భయానికి తావులేని, భద్రతకు ఊతమిచ్చే పరిస్థితులను కల్పించడమే వారి అంతిమ లక్ష్యం. అలాంటి బాధ్యతాయుత వృత్తిని చేపట్టిన రక్షక భటులు వారి శాఖ కీర్తిని ఇనుమడింపజేస్తూ ప్రజల మన్ననలు పొందాలి. కానీ, వాస్తవ చిత్రం ఇందుకు విరుద్ధంగా ఉండటంతో పోలీసుల ప్రతిష్టకు తూట్లు పడుతున్నాయి. రాష్ట్రంలో ఇటీవల చోటుచేసుకొన్న ఘటనలే ఇందుకు తార్కాణం. భూవివాదాల్లో తలదూర్చడం, బెదిరింపులకు పాల్పడటం వంటి ఆరోపణలు పోలీసుశాఖకు కొత్తేమీ కాదు. ప్రస్తుతం ఆ స్థాయి దాటిపోయి లైంగికదాడులకు పాల్పడే స్థితికి దిగజారింది. అవినీతి, భూ, ఆస్తి తగాదాల కేసుల్లో చిక్కుకోవడంతోపాటు తమ అనైతిక చర్యలతో శాఖ పరువును, విశ్వసనీయతను అభాసుపాలు చేస్తున్న వారి సంఖ్య పెరుగుతోంది. తాజాగా కాళేశ్వరం ఎస్సై తన కింద పనిచేసే ఓ మహిళా హెడ్‌కానిస్టేబుల్‌పై లైంగిక వేధింపులకు పాల్పడ్డ వ్యవహారం రాష్ట్రంలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. గతంలోనూ ఇలాంటి ఘటనలకు పాల్పడ్డ చరిత్ర ఆయనకు ఉంది. ఒక్కొక్క చోట ఒక్కో వివాదం. ఏ తీగ లాగినా కదులుతోంది పోలీసు డొంకలే. 'భూవివాదంలో కొట్టి చంపుతున్నారు.. కాపాడండి' అంటూ నారాయణపేట జిల్లా ఊట్కూరు పోలీసుస్టేషన్ పరిధిలో బాధితులు డయల్-100కు ఫోన్ చేస్తే స్థానిక ఎస్సై మాత్రం స్పందించలేదు. దాదాపు 4 గంటల తర్వాత ఘటనా స్థలానికి పోలీసులు చేరుకునేటప్పటికి ఓ వ్యక్తి నిండు ప్రాణం పోయింది. హైదరాబాద్ సీసీఎస్‌లో ఏసీపీ ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో అరెస్టయ్యారు. గతంలోనూ ఆయనపై అనేక ఆరోపణలు ఉన్నప్పటికీ ఉన్నతాధికారులు పట్టించుకోకపోగా.. కీలకమైన కేసుల బాధ్యతలు అప్పగించారు. ఇదే సీసీఎస్‌లో సీఐ రూ.3 లక్షల లంచం తీసుకుంటూ రెడ్‌హ్యాండెడ్‌గా చిక్కారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం పోలీసుశాఖకు మాయనిమచ్చలా మారింది. ఈ కేసులో ఇప్పటికే నలుగురు పోలీసు అధికారులు అరెస్టు కాగా.. విశ్రాంత ఐజీ స్థాయి అధికారి కీలక నిందితుడిగా ఉన్నారు. చివరకు జడ్జీల ఫోన్లు కూడా ట్యాప్ చేసినట్టు నిందితులు ఒప్పుకోవడం సంచలనంగా మారింది. ఎన్నికల సందర్భంగా ఒక ఎస్పీ స్థాయి అధికారే స్వయంగా డబ్బు తరలింపునకు ఎస్కార్ట్ ఏర్పాటు చేశారని దర్యాప్తులో వెల్లడైంది. ఓ విశ్రాంత ఐఏఎస్ అధికారి ఇంటి కబ్జా కేసులో ఐపీఎస్ అధికారిపై కేసు నమోదైంది. మరోవైపు నగరవాసులు 'డయల్ 100'కు ఫోన్ చేయాలంటేనే హడలిపోతున్నారు. తమకు ఫోన్ చేసిన బాధితుల వివరాలు స్వయంగా పోలీసులే రౌడీమూకలకు అందిస్తుండటమే ఇందుకు కారణం. వివాదాలను పరిష్కరించాల్సిన వ్యవస్థే ఇలా కొత్త సమస్యాత్మకంగా మారడం శోచనీయం. కేసుల విచారణలో.. సాంకేతికత వినియోగంలో తెలంగాణ పోలీసులకు దేశవ్యాప్తంగా మంచి పేరుంది. కానీ కొందరి తీరుతో ఆ కీర్తి కాస్తా మసకబారుతోంది. పోలీసులకు ప్రజల మధ్య సత్సంబంధాల విషయంలో ఆదినుంచీ ఉన్న అగాధం నేడు మరింత పెద్దది అవు తుందే తప్ప తగ్గడం లేదు. ఫలితంగా సమాజంలో ఆ శాఖ పట్ల ప్రతికూల వైఖరి, వ్యతిరేక దృక్పథం వేళ్లూనుకున్నాయి. ప్రజల్లో నెలకొన్న ఈ అభిప్రాయాలను తొలగించుకొవాల్సిన బాధ్యత నిస్సందేహంగా పోలీసులదే. ఆ దిశగా అడుగులు వేయాల్సిందిపోయి%ొ%కఠిన శిక్షపడే సెక్షన్ల కింద నేరాన్ని మోపేందుకు కొందరు పోలీసులు ఎంతమాత్రం వెనకాడరని వాస్తవ ఘటనలు రుజువు చేస్తున్నాయి. ఇలాంటి ఘటనలు ఆ శాఖ ప్రతిష్టను మంటగలుపుతున్నాయి. గతంలో తెరవెనకే ఉండిపోయిన దురాగతాలు సామాజిక మాధ్యమాల పుణ్యమా అని నేడు కళ్లెదురుగా కనిపిస్తున్నాయి. నడిరోడ్డుపై ప్రజలను చితకబాదడం, చిరువ్యాపారులపై ప్రతాపం చూపడం, మద్యం తాగి ఒళ్లు తెలియకుండా పడిపోవడం లాంటి ఘటనలు పోలీసులను మరింత చులకన చేస్తున్నాయి. శాఖలో అంతర్గత సంబంధాల్లోనూ కర్కశత్వం రాజ్యమేలడం గమనార్హం. కిందిస్థాయి సిబ్బంది పట్ల చిన్నచూపు, నియంతృత్వ వైఖరి, ప్రతీకార ధోరణులకు పాల్పడే ధోరణులు అంతకంతకూ తీవ్రమవుతుండటం కూడా పోలీసు వ్యవస్థలో అతిపెద్ద సమస్యగా మారింది. సహజంగా రాజ్యం చేసే ప్రతి పనికి వత్తాసు పలకడం పోలీసు వ్యవస్థ పని. అందుకనే అధిపత్యం, పీడన ఆ వ్యవస్థకు అలవాటుగా మారిపోయాయి. సమాజంలో నెలకొన్న అవినీతిని వెలికితీయాల్సిన వ్యవస్థ అవినీతిలో కూరుకుపోతోంది. ఇప్పుడు నేరాల మకిలి కూడా అంటించుకుంటోంది. ప్రజాస్వామిక దృక్పథంతో ప్రజలను రక్షించే వ్యవస్థగా పోలీసుశాఖ మారడం కష్టతరమైనప్పటికీ జరగాల్సిన అది అవసరం ఉంది. 'ఫ్రెండ్లీ పోలీస్' వంటి నినాదాలు ఎన్ని ఇచ్చినప్పటికీ, సంస్థాగతంగా మారకుండా ప్రజా'రక్షకులు'గా పేరు తెచ్చుకోలేరు.

# దేశం ముందు ఎమర్జెన్సీని మించిన సవాళ్లు !




న్యూఢిల్లీ,కొత్తగా మూడోసారి ప్రధానిగా అవకాశం దక్కించుకున్న నరేంద్ర దామోదర దాస్ మోడీ..మాట తీరులో మార్పు కనిపించడం లేదు. పనితీరులోనూ మార్పు వస్తుందని అనుకోవడం కూడా భ్రమే అవుతుంది. ఇంకా పాత విషయాలను పట్టుకుని వేలాడుతూ..కాంగ్రెస్ లక్ష్యంగా విమర్శలతో ముందకు సాగాలని అనుకుంటు న్నట్లు తొలిరోజు పార్లమెంట్ సమావేశాల సందర్భంగా ఎమర్జెన్సీపై చేసిన వ్యాఖ్యలతో స్పష్టం అవుతోంది. ఆయన చేపట్టిన కాంగ్రెస్ ముక్త భారత్ నినాదం ఇప్పటికే బెడిసి కొట్టింది. తన పదేళ్ల కాలంలో దెబ్బతిన్న రంగాలను, ప్రజల గురించి ఆలోచించి, వాటిని సరిదిద్దుతానని చెప్పడం లేదు. ప్రధానంగా దేశం ఆర్థికంగా కుదేలయ్యింది. డాలర్ మారకం రేటు పెరుగుతోంది. నిరుద్యోగం పెరుగుతోంది. అగ్నిపథ్ పథకం పై దేశవ్యాప్తంగా అసంతృప్తి ఉంది. జిఎస్టీ భారాలు తట్టుకోలేక పోతున్నారు. వ్యవసాయానికి చేయూత కోసం రైతులు ఎదురు చూస్తున్నారు. నిత్యావసర ధరలు అమాంతంగా పెరిగాయి. పదేళ్లయినా మోడీ ఇలాంటి సమస్యలపై మాట్లాడడం లేదు. అధికార, విపక్షాలు తమ రాజకీయాల కోసం ప్రజలు బలిపశువులుగా చేసి ఆడుకుంటున్నారు. ఇందిరా గాంధీ నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం దేశంలో ఎమర్జెన్సీని విధించి మంగళవారం తో 50 ఏళ్లు పూర్తవుతుంది. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎమర్జెన్సీ ఓ మచ్చ అని ప్రధాని మోడీ చేసిన వ్యాఖ్యలు ఇంకా అవసరమా అన్నది ప్రజలు చర్చించాలి. పదేళ్లుగా మోడీ ఏటా ఇది వల్లె వేస్తూనే ఉన్నారు. ప్రజలు తమ విధానాలను విశ్వసించారని మోడీ చెప్పుకోవడం ఇంకా సిగ్గుచేటు. ఫలితాలను విశ్లేషిస్తే మోడీ పాలనా తీరుపై ప్రజలు అంకుశం దింపారు. ఇది గుర్తెరిగి దేశానికి మూడోసారి సేవ చేసే అదృష్టాన్ని కల్పించారని ఆనందపడాలి. అందుకు ప్రజలకు ధన్యవాదాలు తెలపడం కాదు..ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తానని చెప్పాలి. ఇంకా ఎమర్జెన్సీ, కాంగ్రెస్ పాలన అంటూ సాగితే ప్రజలు క్షమించరని గుర్తించాలి. గత పదేళ్ల పాపాలను కడుక్కుని ప్రజలకు మెరుగైన పాలన అందించాలి. ఇప్పుడు ఉన్నది బిజెపి పాలన కాదని, ఎన్‌డిఎ పాలన అని మోడీ గుర్తిస్తే మరీ మంచిది. సరికొత్త విశ్వాసంతో తాజాగా సమావేశాలను ప్రారంభిస్తున్నామని, ఈ ఐదేళ్లపాటు రాజ్యాంగాన్ని గౌరవిస్తూ నిర్ణయాలు తీసుకుం టామని మోడీ స్పష్టం చేశారు కనుక అందుకు అనుగుణంగగా ముందుకు సాగాలి. స్వాతంత్యానంతరం వరుసగా మూడోసారి ప్రజలకు సేవ చేసే అవకాశం దక్కడం గొప్ప విషయంగా భావించాలి. ప్రజలు బాధ్యతాయుతమైన ప్రతిపక్షాన్ని కోరుకుంటున్నారని అంటున్న మోడీ అందుకు తగ్గట్లుగా విపక్షాలను కూడా గౌరవించాలి. వారు ప్రజల పక్షాన పోరాటం చేసినప్పుడు సమస్యలను గుర్తించాలి. గతంలో ప్రతిపక్షాలను బుల్‌డోజ్ చేశారు. ఇప్పుడా పరిస్థితి ఉండకపోవచ్చు. ప్రజాస్వామ్య మర్యాదను కాపాడేలా, సామాన్య పౌరుల ఆకాంక్షలకు అనుగుణంగా విపక్షాలు నడుచుకోవాలని అంటున్న మోడీ..తనకూ అదే సూత్రం వర్తిస్తుందని గుర్తించాలి. ప్రధాని మోదీ 50 ఏళ్ల కిందటి ఎమర్జెన్సీ గురించి ఇప్పుడు మాట్లాడు తున్నారని, కానీ, గత పదేళ్లలో అప్రకటిత ఎమర్జెన్సీ గురించి ఆయన మర్చిపోయారని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే చేసిన వ్యాఖ్యలు గమనార్హం. నీట్ ఆందోళనలు, పశ్చిమ బెంగాల్లో రైలు ప్రమాదం, మణిపూర్‌లో కొనసాగుతున్న అశాంతిపై ఆయన మాట్లాడాలని దేశం కోరుకుంటోందని వ్యాఖ్యానించారు. మోదీకి వ్యతిరేకంగా ప్రజలు తీర్పు ఇచ్చారని అన్నారు. పార్లమెంటు లోపల, బయట ప్రజల గళాన్ని వినిపిస్తూనే ఉంటామన్నారు. ఇకపోతే పార్లమెంట్ కొత్త భవనంలో 18వ లోక్‌సభ కొలువుదీరింది. ఈ భవనంలో లోక్‌సభ సభ్యుల ప్రమాణ స్వీకారం జరగడం ఇదే తొలిసారి. విపక్ష కూటమి 'ఇండియా' నేతలు తొలిరోజే తమ ఐకమత్యాన్ని చాటుకునే ప్రయత్నం చేశారు. లోక్‌సభలో తమకు కేటాయించిన చోట ముందు వరసలోనూ కూటమి పార్టీల నేతలు కూర్చున్నారు. తొలుత వారంతా పార్లమెంట్ ఆవరణలోని గాంధీ విగ్రహం వద్దకు చేరుకున్నారు. రాజ్యాంగ ప్రతులను చేతబట్టుకుని, లోక్‌సభకు కలిసి వెళ్లారు. ప్రధాని మోదీ ప్రమాణ స్వీకారం సమయంలో రాహుల్‌గాంధీ సహా.. ఇండియా కూటమి నేతలు రాజ్యాంగ ప్రతులను గాల్లోకి ఊపారు. విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ప్రమాణ స్వీకార సమయంలో.. 'నీట్.. నెట్'.. 'నీట్ షేమ్' అంటూ నినాదాలు చేశారు. నీట్ అక్రమాలపై చర్చించాలని ప్రతిపక్ష సభ్యులు పట్టుపట్టారు. మరోవైపు.. ప్రొటెం స్పీకర్‌గా పార్లమెంట్‌కు ఎక్కువ సార్లు ఎన్నికైన వారికి అవకాశమివ్వాలి. అయితే.. సీనియర్ ఎంపీలున్నా.. బీజేపీ ఉద్దేశపూర్వకంగా భర్తృహరి మెహతాబ్‌ను నియమించడంపై ముందు నుంచి ఇండియా కూటమి అభ్యతరం వ్యక్తం చేస్తోంది. ఈ క్రమంలో.. ప్రొటెం స్పీకర్ ప్యానెల్‌లో నియమితులైన కాంగ్రెస్ సభ్యుడు కొడికున్నిల్ సురేశ్, డీఎంకే సభ్యుడు టీఆర్ బాలు, తృణమూల్ ఎంపీ సుదీప్ బందోపాధ్యాయ్.. భర్తృహరి నియామకాన్ని నిరసిస్తూ వాకౌట్ చేశారు. ఇండియా కూటమి నేతలు ప్రొటెం స్పీకర్ నియామక తీరు రాజ్యాంగ ఉల్లంఘనేనంటూ నిరసన తెలిపారు. భర్తృహరి కంటే.. కాంగ్రెస్ ఎంపీ కె.సురేశ్ సీనియర్ అని వివరించారు. దళితుడైనందువల్లే సురేశ్‌కు అవకాశమివ్వలేదని ఆరోపించారు. ఇలాంటి చిన్న విషయాల్లో కూడా ఉదారంగా ఉండడం అసవరం. ఒకవేళ సురేశ్ సీనియర్ అయివుంటే గౌరవించి ఉండాల్సింది. ఇకపోతే ఇప్పటికే మంత్రివర్గంలో మెజార్టీ పోర్టుఫోలియోలన్నీ బిజెపి నేతలే చేపట్టారు. ఈ క్రమంలో స్పీకర్ విషయంలోనూ మోడీ నిరంకుశం బయటపడింది. మరోమారు ఓం బిర్లానే ఆయన ఎంపిక చేసుకున్నారు. లోక్‌సభలో బిజెపి బలం తక్కువగా ఉన్నందు వల్ల మోడీ ముందుచూపుతో ఓంబిర్లాకు అవకాశం ఇచ్చివుంటారు. ఎన్‌డిఎ పక్షాలు పట్టుబట్టివుంటే ఇలా జరిగేది కాదు. అలాగే అనేక సమస్యల విషయంలో ఎన్‌డిఎ పక్షాలు కప్పదాటు వైఖరిని వదిలి గట్టిగా నిలబడాలి. దేశం కోసం తమ గొంతు ఎత్తాలి. అప్పుడే మెరుగైన పాలనను చూస్తాం. మోడీ నిరంకుశాన్ని తగ్గించగలుగుతాం. ఇది గుర్తించి విపక్షాలుకూడా ప్రజాస్వామ్యయుతంగా వ్యవహరించి, ప్రజల సమస్యలపై పోరాడితే మంచిది.

# బిజెపి ఎమ్మెల్యే నల్లమిల్లి సంచలన వ్యాఖ్యలు

విజయవాడ,వైసిపిని జగన్ కాంగ్రెస్‌లో విలీనం చేయడం ఖాయమని బిజెపి ఎమ్మెల్యే నల్లమిల్లి సంచలన వ్యాఖ్యలు చేశారు. వైఎస్ఆర్‌సీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి బెంగళూరు వెళ్లింది ఆ రాష్ట్ర డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ తో చర్చలకు అని బీజేపీ ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ఆనపర్తిలో మీడియాతో మాట్లాడిన ఆయన .. ప్రజలు ప్రతిపక్ష నేత హోదా కూడా ఇవ్వకుండా ఓడించడంతో దిక్కుతోచని స్థితిలో ఉన్న ఆయన తన పార్టీని కాంగ్రెస్ లో విలీనం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఈ మేరకు డీకే శివకుమార్ తో చర్చలు జరిపినట్లుగా సమచారం ఉందన్నారు. ఎన్నికల్లో ఓటమి తర్వాత వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి అసెంబ్లీలో ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసి పులివెందుల వెళ్లారు. అక్కడ రెండు రోజులు ఉన్న తరవాత బెంగళూరు చేరుకున్నారు. ప్రస్తుతానికి ఆయన అక్కడే ఉంటారని వైసీపీ వర్గాలు చెబుతున్నాయి. మళ్లీ అసెంబ్లీ సమావేశాలు ఉన్నప్పుడు ఏపీకి వచ్చే అవకాశం ఉంది. అయితే ఆయనకు ప్రతిపక్ష నేత హోదా ఇస్తేనే వస్తారని లేకపోతే రారని వైసీపీ వర్గాలు చెబుతున్నాయ. ఒక వేళ అసెంబ్లీకి రాకూడదని నిర్ణయం తీసుకుంటే ఆయన బెంగళూరులోనే ఉండిపోయే అవకాశం ఉంది. అయితే కాంగ్రెస్ తో విలీనానికి చర్చలు అన్నది మాత్రం రాజకీయవర్గాల్లో ఆశ్చర్యం వ్యక్తమవుతోంది. కాంగ్రెస్ పార్టీ నుంచి బయటకు వచ్చిన సొంత పార్టీ పెట్టుకున్న తర్వాత ఆయన ఇప్పటి వరకూ కాంగ్రెస్ గురించి ఎప్పుడూ సానుకూలంగా మాట్లాడలేదు. పైగా రాహుల్ గాంధీపై పలుమార్లు విమర్శలు చేశారు కూడా. ఇటీవల కేంద్రంలో బీజేపీ ప్రభుత్వానికి అంశాల వారీగా మద్దతు ఉంటుందని చెప్పారు. అంతే కానీ ఇండియా కూటమి వైపు వెళ్తున్నామన్న సంకేతాలు కూడా ఇవ్వలేదు. ఇటీవల ఈవీఎంలపై జగన్మోహన్ రెడ్డి అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. బ్యాలెట్ తో ఎన్నికలు నిర్వహించాలంటున్నరు. ఇండియా కూటమి డిమాండ్ కూడా ఇదే . దాంతో మెల్లగా ఇండియా కూటమి దారిలోకి జగన్ వెళ్తున్నారన్న చర్చ జరిగింది. కానీ అలాంటిదేమీ లేదని.. తమ పార్టీ ఓటమిపై ఉన్న అనుమానాల్ని మాత్రం వ్యక్తం చేస్తున్నామని అంటున్నారు. వైఎస్ చనిపోయిన తర్వాత రాహుల్ ను ప్రధానిని చేయడమే తమ లక్ష్యమని జగన్ ప్రకటించారు. తర్వాత మనసు మార్చుకున్నారు. అయితే ఇప్పుడు సోదరి షర్మిల కాంగ్రెస్ పార్టీలో చేరి పీసీసీ చీఫ్ అయ్యారు. కాంగ్రెస్ పార్టీ ఓటు బ్యాంకును వెనక్కి తెచ్చేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. అదే జరిగితే వైసీపీ ఎక్కువ నష్టం జరుగుతుందన్న అంచనాలు ఉన్నాయి. ఈ క్రమంలో కాంగ్రెస్ లో విలీనానికి వైసీపీ చర్చలేనే పుకార్లు రావడం ఆసక్తికరంగా మారింది.

# ఐదేళ్లలో కుప్పంను తీర్చిదిద్దుతా

చిత్తూరు,కుప్పం ప్రజలు ఎప్పుడూ తనపై నమ్మకం ఉంచారని, మరో జన్మంటూ ఉంటే కుప్పంలోనే జన్మిస్తానని సీఎం చంద్రబాబు అన్నారు. ఎవరైనా కుప్పంలో రౌడీయిజం చేస్తే.. అదే వారికి చివరిరోజు అవుతుందని హెచ్చరించారు. కేబినెట్లో 8మందికి కొత్తవారికి అవకాశం కల్పించామని కుప్పం నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన సభలో చెప్పారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరువాత తన సొంత నియోజకవర్గం కప్పంలో ఇది తొలిపర్యటన. ఈ పర్యటనలో భాగంగా పలు అభివృద్ధి కార్యక్రమాలను శ్రీకారం చుట్టారు. గాలేరు నగరి, హంద్రీనీవా ప్రాజెక్టులను పరిశీలించారు. అనంతరం కుప్పం బస్టాండు వద్ద ఏర్పాటు చేసిన బహిరంగసభలో ప్రసంగించారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి కొన్ని కీలక వ్యాఖ్యలు చేశారు. కుప్పంను అభివృద్ధికి నమూనాగా తయారు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ నియోజకవర్గానికి ఔటర్ రింగ్ రోడ్డు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఏర్పాటు చేస్తామన్నారు. అంతేకాకుండా ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. అందులో భాగంగా ఒక్కో గ్రామానికి రూ. 10కోట్లు అభివృద్ధి నిధి ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఇటీవల జరిగిన ఎన్నికలు ఎంతో చారిత్రాత్మకం అని వివరించారు. రాబోయే ఐదేళ్లలో కుప్పం ప్రజల రుణం తీర్చుకుంటానని అన్నారు. కేబినెట్లో కొత్తవారికి ఎక్కువగా అవకాశం ఇచ్చామన్నారు. అలాగే 8మంది బీసీలకు కేబినెట్లో చోటు కల్పించామని చెప్పారు. కుప్పంలో హంద్రీనీవా నీటితో చెరువులన్నీ నింపుతామన్నారు. వైసీపీకి కాంట్రాక్టర్లపై ఉన్న ప్రేమ రైతులపై లేదని విమర్శించారు. త్వరలోనే కుప్పంకు విమానాశ్రయం తీసుకువస్తామన్నారు. అంతకుముందు శాంతిపురం మండలం చిన్నారి దొడ్డి, జల్లిగాని పల్లి దగ్గర హంద్రీ నీవా కాలువ పనులు చంద్రబాబు పరిశీలించారు. హంద్రీ నీవా కాలువ స్థితిగతులపై ఇరిగేషన్ శాఖ అధికారులతో చర్చించారు. ఇంకా చేపట్టాల్సిన పనులు, పూర్తి కావాల్సిన పనుల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. శాంతిపురం మండలం శివపురంలో తన సొంత ఇంటి నిర్మాణ పనులను పరిశీలించారు చంద్రబాబు. 2 ఏళ్ల క్రితం చంద్రబాబు ఇంటి నిర్మాణానికి భూమి పూజ చేశారు. 2.1 ఎకరాల స్థలంలో ఈ ఇంటి నిర్మాణం కొనసాగుతోంది. నిర్మాణ పనులపై కాంట్రాక్టర్ నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు ఏపీ సీఎం. ఎన్టీఆర్ సర్కిల్ దగ్గర ఏర్పాటు చేసిన సభలో ప్రసంగించిననంతరం ఆర్ అండ్ బి అతిథి గృహంలో పార్టీ నేతలతో సమావేశం అవుతారు సీఎం చంద్రబాబు. అనంతరం ఉండవల్లిలోని తన నివాసానికి బయలుదేరి వెళనున్నారు.

# నీట్ పరీక్షను పూర్తిగా రద్దుచేయాల్సిందే

న్యూఢిల్లీ,నీట్ పరీక్షను పూర్తిగా రద్దుచేయాలని బెంగాల్ సీఎం మమతా బెనర్జీ కోరారు. ప్రశ్నపత్రం లీకేజీపై సమగ్ర నిష్పాక్షిక దర్యాప్తు జరిపించాలని ప్రధాని మోదీకి లేఖ రాశారు. నీట్‌ను తొలగించి, ఉమ్మడి ప్రవేశ పరీక్ష ద్వారా మెడికల్ కోర్సుల్లో చేరేందుకు విద్యార్థులను ఎంపిక చేసే స్వేచ్ఛను రాష్ట్రాలను అప్పగించే అంశాన్ని పరిశీలించాలని ప్రధానిని కోరారు. తక్షణమే పాత పద్ధతిని పునరుద్ధరించాలని ప్రధానమంత్రిని కోరారు. భారత్, బంగ్లాదేశ్ మధ్య నీటి పంపకాలకు సంబంధించి ఇరు దేశాల ప్రధానులు నరేంద్ర మోదీ, షేక్ హసీనా మధ్య జరిగిన చర్చలకు కేంద్రం తనను ఆహ్వానించక పోవడంపై పశ్చిమబెంగాల్ సీఎం మమతా బెనర్జీ మండిపడ్డారు. పశ్చిమబెంగాల్ ప్రమేయం లేకుండా ఇరు దేశాలు నీటి పంపకాలపై చర్చలు జరపడంపై ఆమె అభ్యంతరం వ్యక్తం చేసన్తూ మోదీకి లేఖ రాశారు. పశ్చిమబెంగాల్ రాష్ట్ర ప్రభుత్వంతో సంప్రదించకుండా, అభిప్రాయం తీసుకోకుండా ఏకపక్షంగా చర్చలు, సంప్రదింపులు జరపడం ఆమోదయోగ్యం కాదు' అని మమత పేర్కొన్నారు. తీస్తా నదీ జలాల పరిరక్షణ-నిర్వహణ, 1996 నాటి గంగా జలాల ఒప్పందం పునరుద్ధణ అంశాలపై ఇటీవల మోదీ, హసీనా చర్చలు జరిపారు. అనంతరం మోదీ మీడియాతో మాట్లాడుతూ.. త్వరలో సాంకేతిక బృందాన్ని బంగ్లాదేశ్కు పంపనున్నట్టు తెలిపారు. ఒప్పందం ప్రకారం తీస్తా జలాల పరిరక్షణ, నిర్వహణకు తగిన మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు పెద్ద రిజర్వాయర్ను నిర్మించడానికి భారత్ సిద్ధంగా ఉంది. అయితే భారత్, బంగ్లాదేశ్ మధ్య నీటి పంపకాల ఒప్పందాన్ని చాలాకాలంగా మమత వ్యతిరేకిస్తున్నారు.

# వారాహి దీక్షలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జీవీఆర్



ఆంధ్రప్రదేశ్‌లో జనసేన పార్టీ తరపున గెలిచిన ఎమ్మెల్యేలకు శాసనసభపై అవగాహన కార్యక్రమం జరిగింది. విజయవాడలోని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ క్యాంపు ప్రారంభమైన పవన్ కళ్యాణ్ సహా 21 మంది ఎమ్మెల్యేలు. శాసనసభ వ్యవహారాలు, సభ నియమావళిని అధికారులు ఎమ్మెల్యేలకు వివరించారు.

వారాహి దీక్షలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జీవీఆర్

ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సంప్రదాయ వస్త్రధారణలో ఈ శిక్షణ కాషాయ వస్త్రాలు ధరించారు. దీనికి కారణం ఏంటంటే.... పవన్ కళ్యాణ్ రేపటి (జూన్ 26) నుంచి 11 రోజుల పాటు వారాహి అమ్మవారి దీక్షలో ఉండనున్నారు. ఎన్నికల్లో జనసేన పార్టీ ఘన విజయం సాధించిన నేపథ్యంలో ఆయన ఈ దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా 11రోజుల పాటు ఉపవాస దీక్షలో ఉండనున్నారు.

వారాహి దీక్షలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జీవీఆర్

డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కి దైవ భక్తి ఎక్కువ. ఆయన వారాహి అమ్మవారి భక్తుడు కూడా. అందువల్లే ఎన్నికల ప్రచారం కోసం తయారు చేసిన వాహనానికి వారాహి అని పవన్ కళ్యాణ్ పేరు. తెలంగాణలోని కొండగట్టుతో పాటు విజయవాడలోని ఇంద్రకీలాద్రిపై ఈ వాహనాన్ని ప్రారంభించిన సమయంలో పూజలు జరిగాయి. ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికల ప్రచారం కూడా ఈ వాహనం పైనుంచే చేసి.. పవన్ ఘన విజయం సాధించారు. జనసేన పోటీ చేసిన 21 అసెంబ్లీ, 2 పార్లమెంటు స్థానాల్లో వంద శాతం స్ట్రైక్ రేట్ విజయం సాధించింది. దీంతో వారాహి వాహనం సెంటిమెంట్ కూడా కలిసి వచ్చింది. ఇక, 11 రోజుల పాటు వారాహి దీక్ష పాటించనున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్... దీక్ష పూర్తయ్యే వరకు ఉపవాసంలో ఉండనున్నారు. ఈ సమయంలో కేవలం పాలు, పండ్లు లాంటి కొద్దిపాటి ఆహారాన్ని మాత్రమే తీసుకుంటారు. గత ఏడాది జూన్‌లో కూడా పవన్ కళ్యాణ్ వారాహి అమ్మవారి దీక్ష పాటించారు. వారాహి విజయ యాత్ర చేపట్టిన సమయంలో అమ్మవారి దీక్ష జరిగింది. వారాహి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.

వారాహి దీక్షలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జీవీఆర్

పవన్ కళ్యాణ్ పిఠాపురం నుంచి అసెంబ్లీ ఎన్నికల బరిలో దిగి.. ఘన విజయం సాధించారు. వైసీపీ అభ్యర్థి వంగా గీతపై 70వేల పచిలుకు మెజారిటీతో గెలుపొందారు. అలాగే జనసేన తరపున పోటీచేసిన మరో 20 అసెంబ్లీ, 2 పార్లమెంటు నియోజకవర్గాల్లోనూ అభ్యర్థులను గెలిపించుకున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా టీడీపీ-జనసేన-బీజేపీ ఘన విజయం వెనుక పవన్ కళ్యాణ్ పాత్ర ఉంది. ఈ పర్యాయ సాక్షాత్తూ ప్రధాని మోదీ ప్రస్తవించారు.

వారాహి దీక్షలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జీవీఆర్

ఇంతటి ఘన విజయం సాధించిన పవన్ కళ్యాణ్ చంద్రబాబు ప్రభుత్వంలో ఉప ముఖ్యమంత్రి హెూదా దక్కించుకున్నారు. అలాగే 5 శాఖల మంత్రి కూడా అయ్యారు. పవన్ కళ్యాణ్తోపాటు జనసేన నుంచి మరో ఇద్దరు ఎమ్మెల్యేలు మంత్రులు కూడా అయ్యారు.

# గుదిబండగా అక్రమ కనెక్షన్లు...

వరంగల్, పేరురుపోతున్న విద్యుత్ బకాయల కారణంగా సంస్థకు నష్టాలు తప్పడం లేదు. ప్రస్తుతం వరంగల్ రూరల్, అర్బన్‌గా రెండు డివిజన్లుగా విభజించి సేవలు అందిస్తున్నారు. ఈ రెండు డివిజన్‌లలోనే సుమారు నాలుగు లక్షలకుపైగా విద్యుత్తు సర్వీసులు ఉన్నాయి. అత్యధిక ఆదాయం కూడా ఈ రెండు డివిజన్ల నుంచే వస్తుంది.

విద్యుత్ ఉద్యోగుల సంఖ్య పెరిగినా ఆదాయ వనరులు పెద్దగా పెరిగిన దాఖలాలు లేకపోవడంతో కంపెనీ పీకల్లోతు నష్టాలతో కాలం నెట్టుకొస్తుంది. పదోన్నతులు కల్పించకుండా ప్రస్తుతమున్న ఇంజినీర్లతోనే కొత్త జిల్లాల్లో సర్దుబాటు చేస్తున్నారు. పని లేని విభాగాలకు సంబంధించిన పోస్టులను రద్దు చేసి సర్దుబాటు చేశారు. పేరుకుపోయిన బకాయిలు వసూలయితేనే సంస్థ మనుగడ సాధ్యమని కొందరు అధికారులు అన్నారు. ఇదిలావుంటే గ్రేటర్ పరిధిలో సుమారు పదివేల వరకు అక్రమ నల్లా కనెక్షన్లు ఉన్నట్లు ఇంజినీరింగ్ అధికారులు భావిస్తున్నారు. గత మూడు నెలల కింద డివిజన్ల వారీగా చేసిన సర్వే ఆధారంగా అధికారులకు సుమారు ఆరువేల అక్రమ నల్లా కనెక్షన్లు ఉన్నట్లు తేలింది. దీనికి అదనంగా మరో నాలుగు వేల వరకు అక్రమ కనెక్షన్లు ఉంటాయని అంచనాకు వచ్చారు. రెసిడెన్షియల్ నల్లా కనెక్షన్లతో పాటు కమర్షియల్ కనెక్షన్లు కూడా పెద్ద ఎత్తున ఉన్నట్లు వారు గుర్తించారు. పెద్దమొత్తంలో బల్దియా ఆదాయానికి అక్రమ నల్లాలతో గండి పడుతోందని భావిస్తున్న అధికారులు వాటిని క్రమబద్ధీకరించే పక్రియకు శ్రీకారం చుడుతున్నారు. క్షేత్రస్థాయిలో అక్రమ నల్లాల తొలగింపు పక్రియను చేపట్టాలని అధికారులు నిర్ణయించారు. పెద్ద సంఖ్యలో ఉన్న అక్రమ నల్లా కనెక్షన్లను క్రమబద్ధీకరిస్తే కార్పొరేషన్‌కు పెద్దమొత్తంలో ఆదాయం వస్తుందని వారు భావిస్తున్నారు.

# రైల్‌రోకో కేసులో విచారణపై స్టే విధించిన కోర్టు

హైదరాబాద్,తెలంగాణలో విద్యుత్ కొనుగోలు ఒప్పందాలు, కొత్త థర్మల్ పవర్ ప్లాంట్ల నిర్మాణంపై రాష్ట్ర ప్రభుత్వం వేసిన జస్టిస్ నరసింహారెడ్డి కమిషన్‌ను రద్దు చేయాలని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ హైకోర్టును ఆశ్రయించారు. ఆ కమిషన్‌ను రద్దు చేయాలని రిట్ పిటిషన్ దాఖలు చేశారు.జస్టిస్ నరసింహారెడ్డి కమిషన్ ఏర్పాటు సహజ న్యాయసూత్రాలకు విరుద్ధంగా ఉందని ఆ పిటిషన్‌లో పేర్కొన్నారు. నిబంధనల మేరకే విద్యుత్ కొనుగోలు జరిగిందని పునరుద్ఘాటించారు. జస్టిస్ నరసింహారెడ్డి ప్రెస్‌మీట్లు పెట్టి మరీ ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఈ కేసులో కమిషన్, జస్టిస్ నరసింహారెడ్డి, ఎనర్జీ విభాగాలను ప్రతివాదులుగా ఉన్నారు. తెలంగాణలో గత పదేండ్ల కాలంలో జరిగిన విద్యుత్తు కొనుగోలు ఒప్పందాలు, కొత్త థర్మల్ విద్యుత్తు కేంద్రాల నిర్మాణంపై జరిపేందుకు గత మార్చి 14న రాష్ట్ర ప్రభుత్వం జస్టిస్ ఎల్ నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో ఏకసభ్య విచారణ కమిషన్‌ను ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. కమిషన్ ఆఫ్ ఎంక్వైరీస్ యాక్ట్- 1952 కింద ఏర్పాటైన ఈ కమిషన్ ఇప్పటికే విచారణను ప్రారంభించి,తెలంగాణ విద్యుత్తు సంస్థలకు చెందిన దాదాపు 25 మంది అధికారులను, మాజీ అధికారులను విచారించింది. దీంతో పాటు అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కూడా ఈ నెల 15వ తేదీలోపు వివరణ ఇవ్వాలని కోరుతూ నోటీసులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో కేసీఆర్ 12 పేజీల సుదీర్ఘ లేఖను ఈ నెల 15వ తేదీన కమిషన్‌కు పంపించారు. తెలంగాణలో విద్యుత్తు కొనుగోలు ఒప్పందాలు, కొత్త థర్మల్ పవర్ ప్లాంట్ల నిర్మాణంపై రాష్ట్ర ప్రభుత్వం వేసిన విచారణ కమిషన్ చైర్మన్ కేసీఆర్ ఆ లేఖలో స్పష్టంచేశారు. ఎంక్వైరీ కమిషన్ బాధ్యతలు స్వీకరించిన హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ నర్సింహారెడ్డికి ఈ అంశాలపై విచారణ జరిపే అర్హత లేదని తేల్చిచెప్పారు. విచారణ కమిషన్ బాధ్యతల నుంచి వెంటనే స్వచ్ఛందంగా వైదొలగాలని జస్టిస్ నర్సింహారెడ్డికి కేసీఆర్ విజ్ఞప్తిచేశారు. మిషన్ టర్మ్స్ అంఫ్ రిఫరెన్సెస్‌లో ప్రభుత్వం పేర్కొన్న అంశాలకు, జస్టిస్ నర్సింహారెడ్డి విలేకరుల సమావేశంలో చేసిన వ్యాఖ్యలకు కేసీఆర్ ఆ లేఖలో సూటిగా, దీటుగా బదులిచ్చారు. 'న్యాయ ప్రాధికార సంస్థలైన ఈఆర్సీలు వెలువరించిన తీర్పులపై ఎంక్వైరీ కమిషన్ ఏర్పాటు చట్ట విరుద్ధమని, హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తిగా వ్యవహరించిన మీరు ప్రభుత్వానికి సూచించకుండా, విచారణ కమిషన్ బాధ్యతలు స్వీకరించడం విచారకరం. చట్టవిరుద్ధంగా విచారణ ప్రారంభించడమే కాకుండా, అనేక విషయాలను సమగ్రంగా పరిశీలించకుండానే సమావేశం నిర్వహించి, పలు అంశాలపై అసంబద్ధమైన వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరం. చివరికి న్యాయ ప్రాధికార సంస్థలైన ఈఆర్సీల అధికార పరిధి గురించి చట్టంలో ఏముందో కూడా గమనించకుండా మీరు మాట్లాడారు' అని కేసీఆర్ తీవ్రంగా ఆక్షేపించారు. ఇదిలావుంటే భారాస అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌కు హైకోర్టులో ఊరట లభించింది. రైలు రోకో కేసులో.. తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు విచారణపై కోర్టు స్టే విధించింది. విచారణను వచ్చే నెల 23కు వాయిదా వేసి.. ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది. 2011లో రైలురోకోకు కేసీఆర్ పిలుపునివ్వడంతో కేసు నమోదైంది. ప్రజాప్రతినిధుల కోర్టులో తనపై ఉన్న కేసు కొట్టివేయాలని కేసీఆర్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. రోకో కార్యక్రమంలో తాను ఎక్కడా లేనని పిటిషన్ వేశారు.

# ఎస్ఎఫ్ఐ నిరసన ర్యాలీ..

విశాఖ: నీట్ పరీక్షలు మళ్ళీ నిర్వహించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం విశాఖ లో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ చేపట్టారు. జీవీఎంసీ విగ్రహం నుంచి ఆర్టీసీ కాంప్లెక్స్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం నాయకులు మాట్లాడుతూ.. నీట్ పరీక్ష సరిగా నిర్వహించలేని ఎన్‌టిఏ ను రద్దు చేయాలని నీట్ పరీక్ష పేపర్ లికేజ్‌కు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్య శాఖ మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. నీట్ పరీక్షలో జరిగిన అవకతవకలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని కోరారు. నీట్, యూజీ, పీజీ నిర్వహణ బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాలకు అప్పగించాలని ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం నాయకులు డిమాండ్ చేశారు.కాగా నీట్ అక్రమాలపై దర్యాప్తు బాధ్యతలను స్వీకరించిన సీబీఐ జోరు పెంచింది. బిహార్, గుజరాత్ రాష్ట్రాల్లో నీట్ అవకతవకలకు సంబంధించి నమోదైన ఒక్కో కేసును రీరిజిస్టర్ చేసింది. రాజస్థాన్‌లో మూడు కేసుల దర్యాప్తును స్వీకరించింది. మహారాష్ట్రలోని లాతూరులో యాంటీ టెర్రరిజం స్క్వాడ్ (ఏటీఎస్) నమోదు చేసిన మరో కేసును కూడా సీబీఐ స్వాధీనం చేసుకునే అవకాశం ఉంది. కాగా.. నీట్ అక్రమాలపై బిహార్, గుజరాత్‌లో నమోదైన కేసుల దర్యాప్తునకు ఆదివారానికే పట్నా, గోధ్రాకు చేరుకున్న సీబీఐ ప్రత్యేక బృందాలు దర్యాప్తును ముమ్మరం చేశాయి. పట్నాకు చేరుకున్న సీబీఐ బృందం.. కొద్దిరోజులుగా అక్కడ పేపర్ లీక్ కేసును అత్యంత సమర్థంగా దర్యాప్తు చేస్తున్న ఆర్థిక నేరాల విభాగం (ఈవోయు) కార్యాలయానికి సోమవారం ఉదయం వెళ్లి కీలక వివరాలు సేకరించింది. ముమ్మర దర్యాప్తు చేసి ఇప్పటికే 18 మందిని అరెస్టు చేసిన ఈవోయు.. వారి మొబైల్ ఫోన్లను, సిమ్‌కార్డులను, ల్యాప్‌టాప్‌లను, పోస్ట్‌డేటెడ్ చెక్కులను, కాల్చేసిన నీట్ ప్రశ్నపత్రం అవశేషాలను స్వాధీనం చేసుకుంది. నీట్ అక్రమాలపై దర్యాప్తు బాధ్యతను సీబీఐకి బదిలీ చేస్తూ బిహార్ సర్కారు ఆదివారం సాయంత్రం నోటిఫికేషన్ జారీ చేసిన నేపథ్యంలో.. ప్రస్తుతం జ్యుడీషియల్ కస్టడీలో ఉన్న నిందితులందరినీ విచారణ నిమిత్తం సీబీఐ బృందం ట్రాన్సిట్ రిమాండ్‌పై ఢిల్లీకి తీసుకెళ్లే అవకాశం ఉందని ఈవోయు అధికారి ఒకరు తెలిపారు. ఈ కేసులో కీలక నిందితుడైన దానాపూర్ మునిసిపల్ కార్పొరేషన్ జూనియర్ ఇంజనీర్ సికందర్ ప్రసాద్ యాదవేందుపై ఆదాయానికి మించి ఆస్తుల కేసు కూడా సీబీఐ నమోదు చేసే అవకాశం ఉందని వెల్లడించారు. యాదవేందును ఈ కేసులో ప్రధాన నిందితుడిగా గుర్తించినట్టు ఆ అధికారి వెల్లడించారు. "అతడికి క్రిమినల్ కార్యకలాపాల్లో పాల్గొన్న చరిత్ర ఉంది. 2012లో జూనియర్ ఇంజనీర్ కాక ముందు అతడు రాంచీలో కాంట్రాక్టర్‌గా పనిచేసేవాడు. గతంలో జరిగిన రూ.3 కోట్ల విలువైన ఎల్ఈడీ స్కామ్‌లో అతడికి జైలు శిక్ష పడింది" అని ఆ అధికారి వివరించారు. మరోవైపు.. గోధ్రాకు చేరుకున్న సీబీఐ బృందం స్థానిక పోలీసు అధికారులను కలిసి, నీట్ పేపర్ లీక్‌కు సంబంధించి వివరాలు సేకరించినట్టు పంచమహల్ జిల్లా ఎస్పీ హిమాన్షు సోలంకి తెలిపారు. సీబీఐ దర్యాప్తునకు తాము అన్ని విధాలుగా సహకరిస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కేసులో గుజరాత్ పోలీసులు ఇప్పటిదాకా ఐదుగురిని అరెస్ట్ చేశారు. అక్కడి ఒక కేంద్రంలో పరీక్ష రాసే 27 మంది అభ్యర్థులతో వారు ఒప్పందం చేసుకున్నారు. దాని ప్రకారం.. వారు ప్రశ్నపత్రంలో తమకు తెలిసిన సమాధానాలు రాసి మిగతావాటిని వదిలిపెడితే, వాటికి వీరు సమాధానాలు రాస్తారు. ఇందుకోసం ఒక్కొక్క అభ్యర్థి నుంచి రూ.10 లక్షలు తీసుకున్నారు. ఈ మేరకు వారిపై పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. వారు సహకరించినప్పటికీ.. ఆ 27 మందిలో ముగ్గురు మాత్రమే నీట్‌ను క్లియర్ చేసినట్టు సమాచారం. ఇక.. మహారాష్ట్రలోనూ నీట్ అక్రమాలకు పాల్పడ్డ ఆరోపణలపై నాందేడ్ యాంటీ టెర్రరిజమ్ స్క్వాడ్ (ఏటీఎస్) అధికారులు లాతూర్‌కు చెందిన జలీల్ ఖాన్ ఉమర్ ఖాన్ పఠాన్ అనే జిల్లా పరిషత్ స్కూల్ టీచర్‌ను అరెస్ట్ చేశారు.

# గులాబీ కోటపై ఫిరాయింపుల ఫిరంగులు.. ఆపరేషన్ ఆకర్ష్‌తో బీఆరెస్ పరేషాన్



హైదరాబాద్, అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమితో ఢీలా పడిన బీఆరెస్ పార్టీని లోక్‌సభ ఎన్నికల ఫలితాలు మరింత పాతాళానికి పడేశాయి. అసలే వరుస ఓటములతో నైరాశ్యంలో ఉన్న బీఆరెస్ అగ్రనాయకత్వానికి వరుసగా ఒక్కో ఎమ్మెల్యే పార్టీ ఫిరాయిస్తున్న తీరు పార్టీ మనుగడకే సవాల్‌గా పరిణమిస్తుంది. ఫిరాయింపుల ఫిరంగు గుళ్లతో గులాబీ కోట బీఆరెస్ పార్టీ బీటలు వారుతుంది. లోక్‌సభ ఎన్నికలకు ముందు దానం నాగేందర్, తెల్లం వెంకట్రావు, కడియం శ్రీహరిలు కాంగ్రెస్‌లో చేరడంతో మొదలైన ఫిరాయింపుల పర్వం తాజాగా పోచారం శ్రీనివాస్‌రెడ్డి, ఎం.సంజయ్‌కుమార్‌లు కాంగ్రెస్‌లో చేరడంతో మరింత ఊపందుకుంటుంది.

లోక్‌సభ ఎన్నికల్లో ఒక్క ఎంపీ సీటు గెలుచుకోలేక సున్నకు పరిమితమై ఎనిమిది చోట్ల డిపాజిట్లు కోల్పోయి, కేవలం రెండు స్థానాల్లో మాత్రమే రెండో స్థానంలో నిలిచి.. ఉప ఎన్నికల్లో సికింద్రాబాద్ కంటోన్మెంట్ స్థానం సైతం చేజార్చుకున్న బీఆరెస్ పార్టీకి వరుస వలసలు చావు దెబ్బను తలపిస్తున్నాయి. ఇప్పటికే కాంగ్రెస్‌లో చేరిన ఐదుగురు ఎమ్మెల్యేలతో కలిపి అసెంబ్లీలో 39మంది సభ్యుల బీఆరెస్ బలాన్ని 33కు దిగజార్చుకుని ఎప్పుడు ఏ ఎమ్మెల్యే పార్టీ ఫిరాయిస్తారోనన్న ఆందోళనతో బీఆరెస్ నాయకత్వం కలవరపడుతుంది.

### పిరాయింపుల పర్వానికి తెర లేపిన హస్తం పార్టీ

సీఎం రేవంత్‌రెడ్డి సాధారణ మెజార్టీతో ఉన్న తన ప్రభుత్వ సంఖ్యా బలాన్ని పెంచుకోవడంతో పాటు రాష్ట్రంలో బీఆరెస్‌ను రాజకీయంగా చావు దెబ్బ కొట్టేందుకు ఇదే సరైన సమయమని భావిస్తూ గతంలో తాను పెట్టుకున్న ఫిరాయింపు ఒట్టును గట్టున పెట్టేసి వలసల గేట్లను ఎత్తి పెట్టారు. దీంతో ఒక్కొక్కరుగా బీఆరెస్ ఎమ్మెల్యేలు సీఎం రేవంత్‌రెడ్డితో టచ్‌లోకి వస్తూ తమ కోరికల సాధనకు కాంగ్రెస్‌లో చేరిపోతున్నారు. లోక్‌సభ ఎన్నికల అనంతరం బీఆరెస్ నుంచి భారీగా వలసలుంటాయని కాంగ్రెస్ నేతలు మొదటి నుంచి చెబుతున్నప్పటికి వారిని పార్టీ మారకుండా కట్టడి చేసేందుకు అంతే స్థాయిలో గులాబీ బాస్ కేసీఆర్, ముఖ్య నేతలు కేటీఆర్, హరీశ్‌రావులు శక్తివంచన లేకుండా ప్రయత్నిస్తున్నారు.అయితే పోచారం వంటి సీనియర్ నేత కూడా కాంగ్రెస్‌లోకి వెళ్లిపోవడంతో ఒక్కసారిగా ఆలోచనలో పడిన బీఆరెస్ ఎమ్మెల్యేలు ఇక బీఆరెస్‌లో కొనసాగడంపై అంతర్మథనంలో పడ్డారు. పోచారం, సంజయ్‌ల బాటలోనే మరో 11మంది బీఆరెస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరేందుకు సిద్ధంగా ఉన్నారన్న సంకేతాలు వెలువడుతున్నాయి. దానం నాగేందర్ మరో 20మంది బీఆరెస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో వచ్చేందుకు సిద్ధంగా ఉన్నట్లుగా చెప్పడం ఆసక్తికరం. గత పదేళ్ల పాలనలో అనేక అవినీతి ఆరోపణల్లో కూరుకపోయిన బీఆరెస్ నాయకత్వంపై విశ్వాసం సన్నగిల్లుతున్న క్రమంలో బీఆరెస్ ఎమ్మెల్యేలు ఒక్కొక్కరుగా కారు దిగి వెళ్లిపోతున్నారు. పోచారం, సంజయ్‌ల తర్వాతా నెక్ట్స్ ఫిరాయించే బీఆరెస్ ఎమ్మెల్యే ఎవరన్నదానిపై బీఆరెస్ శ్రేణులు గుబులు చెందుతున్నాయి.

### బీజేపీకి బలపడకూడదనే వేగం పెంచిన కాంగ్రెస్

అసెంబ్లీ ఎన్నికలతో పోల్చితే లోక్‌సభ ఎన్నికల్లో తెలంగాణలో సీట్లు, ఓట్ల శాతం పెంచుకుని రాజకీయంగా ఎనిమిది ఎంపీ స్థానాలు గెలిచి ఏడు స్థానాల్లో రెండో స్థానానికి ఎగబాకిన బీజేపీ వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో అధికారంపై గురి పెట్టింది. ఇందుకోసం అవసరమైన నాయకత్వం కోసం బీఆరెస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు బీజేపీ గాలం వేస్తుంది. ముఖ్యంగా గ్రేటర్ పరిధిలోని ఎమ్మెల్యేలపై, జిల్లాల్లో పట్టణ ప్రాంత ఎమ్మెల్యేలపై కాషాయ పార్టీ కన్నేసింది. చేరికల కోసం ఈడీ, ఐటీ దాడులతో బీఆరెస్ ఎమ్మెల్యేలను దారికి తెచ్చుకోవాలనే బహుముఖ వ్యూహాలను అమలు చేస్తుంది.బీఆరెస్ ఎమ్మెల్యేల చేరికల కోసం బీజేపీ చేస్తున్న ప్రయత్నాలను పసిగట్టిన కాంగ్రెస్ నాయకత్వం అప్రమత్తమైంది.బీఆరెస్ నుంచి బీజేపీలోకి ఎందరు చేరినా ఆ మేరకు ఆ పార్టీకి మరింత బలం చేకూరే అవకాశమున్నందునా అలాంటి అవకాశం ఇవ్వకూడదనే ఆలోచనతో సీఎం రేవంత్‌రెడ్డి ఫిరాయింపుల పర్వాన్ని వేగవంతం చేశారని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. ముఖ్యంగా గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో కాంగ్రెస్‌కు కొత్తగా పార్టీలో చేరిన దానం నాగేందర్‌తో పాటు ఇటీవల గెలిచిన కంటోన్మెంట్ ఎమ్మెల్యే స్థానం మినహాయిస్తే ఎక్కడా ప్రాతినిధ్యం లేకపోవడం సవాల్‌గా మారింది. అందుకే గ్రేటర్ ఎమ్మెల్యేలను హస్తం గూటికి చేర్చే వ్యూహానికి సీఎం రేవంత్‌రెడ్డి పదును పెడుతున్నట్లుగా తెలుస్తుంది. అదే జరిగితే త్వరలోనే గ్రేటర్ సహా డబుల్ డిజిట్ సంఖ్యలో బీఆరెస్ నుంచి కాంగ్రెస్‌లోకి వలసలు ఖాయమన్న విశ్లేషణలు వినిపిస్తున్నాయి.

### ఫిరాయింపుల కట్టడికి బీఆరెస్ వ్యూహం..సుప్రీం కోర్టుకు వెళ్లే యోచన

ఎన్నికల్లో తమ పార్టీ నుంచి గెలిచి కాంగ్రెస్‌లో చేరుతున్న బీఆరెస్ ఎమ్మెల్యేలను కట్టడి చేసేందుకు ఫిరాయింపు ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయించే వ్యూహానికి బీఆరెస్ పదును పెడుతుంది. పార్టీ మారిన బీఆరెస్ ఎమ్మెల్యేలను అనర్హులుగా ప్రకటించాలంటూ సుప్రీంకోర్టులో న్యాయపోరాటం చేయాలని బీఆరెస్ అధినేత కేసీఆర్ ఆలోచిస్తున్నట్లుగా బీఆరెస్ పార్టీ వర్గాల కథనం. ఇప్పటికే ఎమ్మెల్యే దానం నాగేందర్ కాంగ్రెస్‌లో చేరి మూడు నెలలు పూర్తికావస్తుంది. దానంపై అనర్హత వేటు వేయాలంటూ అటు అసెంబ్లీ స్పీకర్‌కు ఫిర్యాదు చేయడంతో పాటు ఇటు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. బీఆరెస్ వేసిన ఈ పిటిషన్‌పై ఈ నెల 27న వాదనలు కొనసాగనున్నాయి. సుప్రీం కోర్టు గతంలో ఇచ్చిన తీర్పు ప్రకారం మూడు నెలల్లో అనర్హత పిటిషన్‌పైన స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని నిబంధన ఉంది. అలాగే సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పులోని పేరా నెంబర్ 30, 33 ప్రకారం హైకోర్టు వెంటనే నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉంది.హైకోర్టు వెంటనే దానంపై అనర్హత వేటు వేయకుంటే సుప్రీంకోర్టుకు వెళ్లాలని బీఆరెస్ భావిస్తుంది. సుప్రీంకోర్టుకు వెళ్లే విషయమై బీఆరెస్ లీగల్ టీమ్ కసరత్తు చేస్తుంది. దానం నాగేందర్‌తో పాటు పార్టీ మారిన ఎమ్మెల్యేలపైన ఒకేసారి సుప్రీంకోర్టుకు వెళ్లాలని బీఆరెస్ వ్యూహ రచన చేస్తుందని పార్టీ వర్గాల సమాచారం. అయితే గతంలో 2014, 2018అసెంబ్లీ ఎన్నికల పిదప టీడీపీ, కాంగ్రెస్‌ల నుంచి పెద్ద ఎత్తున ఎమ్మెల్యేలను చేర్చుకున్న క్రమంలో ఆ పార్టీలు ఎదుర్కోన్న పరిస్థితినే ఇప్పుడు బీఆరెస్ ఎదుర్కోంటుంది. ఆనాడు అనర్హత వివాదంపై టీడీపీ, కాంగ్రెస్‌లు సాగించిన ప్రయత్నాలకు ఎలాంటి ఫలితాలొచ్చాయో ఇప్పుడు బీఆరెస్‌కు అవే ఫలితాలుంటాయని ఇందులో పెద్దగా మార్పులేమి ఉండకపోవచ్చని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

### 26మంది ఎమ్మెల్యేల చేరికే లక్ష్యంగా కాంగ్రెస్ పావులు

కాంగ్రెస్‌లో చేరబోతున్న ఎమ్మెల్యేలను కట్టడి చేసేందుకు బీఆరెస్ నాయకత్వం లీగల్‌గా చేసే ప్రయత్నాలు ఫలించకుండా కాంగ్రెస్ నాయకత్వం సైతం ప్రతివ్యూహన్ని రచిస్తుంది. బీఆరెస్ నుంచి మొత్తం 26మంది ఎమ్మెల్యేలను హస్తం గూటికి చేర్చడం ద్వారా బీఆరెస్ఎల్పీని కాంగ్రెస్‌లో విలీనం చేసి లీగల్‌గా ఫిరాయింపు చట్టంతో ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి సహా కాంగ్రెస్ నాయకత్వం పావులు కదుపుతుందని సమాచారం. 2014లో టీడీఎల్పీని, 2018లో సీఎల్పీని విలీనం చేసుకుని ప్రతిపక్ష హోదా లేకుండా చేసిన కేసీఆర్‌కు బీఆరెస్ఎల్పీ విలీనం ద్వారా రిటర్న్ గిఫ్ట ఇవ్వాలని కాంగ్రెస్ భావిస్తున్నట్లుగా ప్రచారం వినిపిస్తుంది.

### కాంగ్రెస్‌లో వలసల కలకలం

బీఆరెస్ ఎమ్మెల్యేలు ఒక్కొక్కరు కారు దిగి కాంగ్రెస్‌లో చేరిపోతున్న వైనం ఆ పార్టీలో కొందరికి మోదం.. మరికొందరికి ఖేదం కల్గిస్తుంది. ఎన్నికల్లో తమను ఓడించిన బీఆరెస్ ఎమ్మెల్యేలు ఇప్పుడు తమ పార్టీలోకి వచ్చి దర్జాగా అధికారం వెలుగబెడుతుంటే ఇక మా పరిస్థితి ఏమిటన్న బెంగ పలువురు కాంగ్రెస్ నేతలను కలవరపెడుతుంది. తాజాగా బీఆరెస్ జగిత్యాల ఎమ్మెల్యే ఎం.సంజయ్ కాంగ్రెస్‌లో చేరడాన్ని కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి, జగిత్యాల మాజీ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ టీ.జీవన్‌రెడ్డి తీవ్రంగా నిరసిస్తున్నారు. తనకు తెల్వకుండా తన నియోజకవర్గం బీఆరెస్ ఎమ్మెల్యేను పార్టీలో చేర్చుకోవడాన్ని జీవన్‌రెడ్డి జీర్ణించుకోలేకపోతున్నారు. దీంతో ఆయన ఎమ్మెల్సీ పదవికి, కాంగ్రెస్‌కు రాజీనామా చేసే ఆలోచన చేస్తున్నారు. ఆయన బీజేపీలో చేరుతారన్న ప్రచారం వినిపిస్తుంది. అయితే అసంతృప్తితో ఉన్న జీవన్‌రెడ్డిని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అధిష్టానం తరుపున బుజ్జగించినా ఆయన శాంతించలేదని తెలుస్తుంది. త్వరలో మరింత మంది బీఆరెస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరిన పక్షంలో ఈరకమైన అసమ్మతి..తిరుగుబాట్లు కాంగ్రెస్‌లో ప్రకంపనలను రేపే అవకాశం లేకపోలేదంటున్నారు విశ్లేషకులు.

### ఫిరాయింపులపై కేటీఆర్ ట్వీట్‌పై నెటిజన్ల సెటైర్లు

వలసలతో పరేషాన్ అవుతున్న బీఆరెస్ నాయకత్వం పట్ల సానుభూతి కూడా కరువవుతుంది. బీఆరెస్ నుంచి కాంగ్రెస్‌లోకి సాగుతున్న ఫిరాయింపులపై బీఆరెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పెట్టిన ట్వీట్ బూమ్‌రాంగ్ అవుతుంది. 2004-2006 లో కాంగ్రెస్ అధికారంలో ఉన్న సమయంలో కూడా ఎమ్మెల్యేల ఫిరాయింపులను ఎదుర్కొన్నామని అప్పుడు తెలంగాణ ప్రజలు తీవ్రంగా స్పందించి ఆందోళనను ఉధృతం చేయడంతో చివరకు కాంగ్రెస్ తలవంచవలసి వచ్చిందని గుర్తు చేశారు. అదే చరిత్ర మరోసారి పునరావృతమవుతుందని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కేటీఆర్ తన ట్వీట్‌లో హెచ్చరించారు. అయితే హిస్టరీ రిపీట్ అవుతుందన్న కేటీఆర్ పై నెటిజన్లు సెటైర్లు వేస్తున్నారు. గతంలో బీఆరెస్ అధికారంలో ఉన్నప్పుడు 2014లో టీడీపీ ఎమ్మెల్యేలను, 2018లో కాంగ్రెస్ ఎమ్మెల్యేలను చేర్చుకుని ఆ రెండు పార్టీల సీఎల్పీలను విలీనం చేసుకున్నప్పుడు మీకు హిస్టరీ గుర్తు రాలేదా అంటూ ప్రశ్నిస్తున్నారు.

# ఆందోళన కలిగిస్తోన్న అమెరికాలో ఉద్యోగాల కోత



న్యూఢిల్లీ,అమెరికాలో ఉద్యోగాల కోత ఆందోళన కలిగిస్తున్న వేళ ..నిరుద్యోగులకు భరోసా కల్పించేలా భారత ప్రభుత్వం పథకాలు అమలుచేయాలి. పట్టాలు చేతబట్టుకుని వెళ్లిన వారు మళ్లీ బ్యాగు సర్దుకుని వచ్చే దుస్థితి వచ్చింది. చెప్పాపెట్టకుండా అనేక కంపెనీల్లో ఉద్యోగులను తొలగించేస్తున్నారు. దీంతో ఆశతో అమెరికా లాంటి దేశాకు వెళ్లిన వారు బిక్కమొహం వేసుకుని తిరిగి రావాల్సి వస్తోంది. అలాంటి వారు స్వదేశానికి వస్తే వారికి అండగా నిర్ణయాలు తీసుకోవాలి. ఉక్రెయిన్ యుద్ధం కారణంగా వెనక్కి వచ్చిన వైద్య విద్యార్థులవిషయంలో అన్యాయం జరిగింది. ఇప్పుడు వీరికీ అలాంటి అన్యాయం జరగరాదు. దేశం అండగా నిలిచిందన్న సంకేతాలు ఇవ్వాలి. ఉద్యోగాల కల్పనకు ఎంతయినా వెచ్చించాలి. కొత్తగా పని దొరికే రంగాలను ప్రోత్సహించాలి. వారి కష్టాలను మననం చేసుకుని స్వయం ఉపాధి పెంచగలిగితే అంతకు మించిన ఆనందం ఉండదు. యువతకు ఉపాధి కల్పించే రాంగాలకు ఇతోధికంగా అంటే..వడ్డీ రహిత రుణాలు ఇవ్వగలగాలి. ప్రజల కోసం పరితపించేలా పాలన సాగిస్తామని ప్రతిన చేయాల్సిన సమయ మిది. దేశీయంగా ఉత్పత్తులపై దృష్టి పెట్టి స్వయం సమృద్ధి సాధించకుండా విదేశీ పెట్టుబడులకు వెంపర్లాడుతున్న విధానం పోవాలి. దేశీయంగా ఉన్న సాంకేతికతను ఉపయోగించుకుని యువతను స్వయం ఉపాధి వైపు మళ్లేలా సన్నద్ధం చేయాలి. వ్యవసాయం, అనుబంధ రంగాలను అభివృద్ధి చేస్తే ఈ దేశం ఇతర దేశాలకు ఆహారధాన్యాలను ఎగుమతి చేయగలదు. సింగపూర్, మలేషియా తదితర చిన్నదేశాలను ఆదర్శగా తీససుకుని ఆయా రాష్ట్రాలు స్వయం సమృద్ధి సాధించే ప్రణాళికలతో సాగాల్సిన అవసరాన్ని ఈ గణతంత్రం రోజు ప్రతిన తీసుకోవాలి. మేకిన్ ఇండియాను బలంగా ప్రజల్లోకి తీసుకుని వెళ్లి అందుకు అనుగుణంగా కార్యాచరణ చేయాలి. ఇంతకాలం ఎక్కడ లోపం ఉందో గుర్తించి అవలోకనం చేసుకోవాలి. ఆత్మపరిశీలన చేసుకోవాలి. విద్యావైద్య రంగం ఎందుకు వెనకబడి ఉందో తెలుసుకోవాలి. ఆహారధన్యాలను ఇంకా ఎందుకు దిగుమతి చేసుకుంటున్నామో ఆలోచన చేయాలి. అన్నిరంగాల్లో మనం ముందంజ వేయాల్సిన దశలో ఇంకా దిగుబడులపై ఆధారపడుతూ ఎగుమతుల విషయంలో లక్ష్యం లేకుండా సాగుతున్నాం. మనం చేపట్టిన సంస్కరణలు ఫలితాలు ఇవ్వడం లేదన్న విషయాన్ని గుర్తించడం లేదు. జిఎస్టీని సమర్థించిన ఆయా రాష్ట్రాల సిఎంలే ఇప్పుడు దాని బారినుంచి రక్షించాలని కోరుకుంటున్నారు. వివిధ రంగాలపై అదిచూపిస్తున్న చెడు ప్రభావాన్ని విశ్లేషించుకోవాల్సిన కేంద్రం ప్రభుత్వం మొడిగా వ్యవహరిస్తోందే తప్ప ప్రజల కోణంలో ఆలోచించడం లేదు. బ్యాంకుల్లో దాచుకున్న డబ్బును సొంత అవసరాలకు తీసుకోవడానికి కూడా ఇబ్బంది పడటాన్ని గ్రామాల్లో ఇప్పటికీ చూస్తున్నాం. ఆహారధాన్యాల ధరలు పెరుగుతూనే ఉన్నాయి. ముక్కుపిండి వసూలు చేస్తున్న పన్నులను పాలకుల విలాసాలకు ఖర్చు చేసుకుంటున్నారు. ఎన్నికలలో డబ్బు అవసరం లేకుండా సంస్కరణలు తీసుకురాకుండా ఎన్ని చర్యలు తీసుకున్నా లాభం లేదు. రాజకీయ పార్టీల ప్రధాన లక్ష్యం అధికారమే కనుక, ఆ అధికారం కోసం ఎంతకైనా తెగబడతాయని ఈ 75 ఏళ్లలో నిరూపితం అయ్యింది.

# ఫ్లైయాష్ తరలింపులో అక్రమాలు

కరీంనగర్,మంత్రి పొన్నం ప్రభాకర్ అవినీతికి పాల్పడ్డాడంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సవాలు విసిరారు. ముందుగా తాను ఎలాంటి అవినీతి చేయలేదని పేర్కొంటూ తడి బట్టలతో దేవుడి ఫొటో ముందు పాడి కౌశిక్ రెడ్డి ప్రమాణం చేశారు. తాను ఎక్కడా ఒక్క అవినీతి చేయలేదని.. చేసే అవసరం కూడా తనకు లేదని స్పష్టం చేశారు. అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్‌కు సవాలు విసిరారు. బుధవారం మధ్యాహ్నం 12 గంటలకు అపోలో వెంకటేశ్వర స్వామి దేవాలయానికి వచ్చి తన నిజాయతీని నిరూపించుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్‌కు కౌశిక్ రెడ్డి సవాలు విసిరారు. ఫ్లైయాష్ తరలింపు, ఓవర్‌లోడ్ లారీల నుంచి డబ్బులు తీసుకోలేదని దేవుడి మీద ప్రమాణం చేయాలన్నారు. ఒకవేళ నువ్వు రాకపోతే అన్ని స్కామ్‌లు చేసినట్లు, అక్రమంగా వేల కోట్ల రూపాయలు దోచుకున్నానని ఒప్పుకున్నట్లేనని స్పష్టం చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్‌పై పాడి కౌశిక్ రెడ్డి చేసిన ఆరోపణలపై ఇటీవల కాంగ్రెస్ నేత ప్రణవ్‌బాబు స్పందించారు. కౌశిక్ రెడ్డి ఎలాంటి అవినీతి చేయకపోతే చెల్పూరు హనుమాన్ టెంపుల్‌కు వచ్చి ప్రమాణం చేయాలని సవాలు విసిరారు. ఈ సవాలును స్వీకరించిన కౌశిక్ రెడ్డి ఇవాళ చిల్పూరు వెళ్లేందుకు ప్రయత్నించారు. ఈ క్రమంలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు తరలివచ్చారు. దీంతో అప్రమత్తమైన పోలీసులు కౌశిక్ రెడ్డిని వీణవంకలోనే హౌస్ అరెస్టు చేశారు. దీంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితులు నెలకొంది. ఈ క్రమంలో వీణవంకలోని తన ఇంట్లోనే కౌశిక్ రెడ్డి ప్రమాణం చేసి తన నిజాయతీని రుజువు చేసుకున్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్‌పై కౌశిక్‌రెడ్డి చేసిన ఆరోపణలకు ఇటీవల కంగ్రెస్ నేత ప్రణవ్ కౌంటర్ ఇచ్చారు. చెల్పూరు హనుమాన్ టెంపుల్ దగ్గరకు రావాలని సవాలు విసిరారు. ఈ సవాలును పాడి కౌశిక్ రెడ్డి స్వీకరించారు.

# చట్టంలో ఉన్నది ఇదీ..

అమరావతి: అసెంబ్లీలో తమను ప్రధాన ప్రతిపక్షంగా గుర్తించాలని కోరుతు స్పీకర్ అయ్యన్నపాత్రుడికి వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి లేఖ రాశారు. ప్రధాన ప్రతిపక్ష నాయకుడి గుర్తింపు తనకు ఇవ్వకూడదని ముందుగానే నిర్ణయించుకున్నట్టు ఉన్నారని ఆ లేఖలో పేర్కొన్నారు. ప్రధాన ప్రతిపక్ష హోదా ఇవ్వాలంటే 10శాతం సీట్లు ఉండాలని చట్టంలో ఎక్కడా లేదని తెలిపారు. పార్లమెంటులోకాని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లోకాని ఈ నిబంధన పాటించలేదన్నారు. విపక్షంలో ఎవరికి ఎక్కువ సీట్లు ఉంటే వారికే ప్రధాన ప్రతిపక్ష హోదా ఇవ్వాలని చట్టంలో నిర్వచించారని పేర్కొన్నారు. అధికారకూటమి, స్పీకర్ ఇప్పటికే తన పట్ల శతృత్వాన్ని ప్రదర్శిస్తున్నారని పేర్కొన్నారు. 'చచ్చేదాకా కొట్టాలంటూ స్పీకర్ మాట్లాడిన మాటలు వీడియోల ద్వారా బయటపడ్డాయి. ఇలాంటి నేపథ్యంలో అసెంబ్లీలో గొంతు విప్పే పరిస్థితులు కనిపించడంలేదు. అసెంబ్లీలో ప్రధాన ప్రతిపక్షపార్టీగా గుర్తింపుతోనే ప్రజాసమస్యలను బలంగా వినిపించే అవకాశం ఉంటుంది. ప్రతిపక్ష పార్టీగా గుర్తింపుతో సభా కార్యక్రమాల్లో పాల్గొనేందుకు చట్టబద్ధమైన భాగస్వామ్యం లభిస్తుంది' అని జగన్ తన లేఖలో తెలిపారు. 'అసెంబ్లీ విధానం ప్రకారం ముందుగా సభా నాయకుడు, తర్వాత ప్రతిపక్ష నాయకుడు, ఆ తర్వాత మంత్రులు ప్రమాణ్వీకారం చేయాలి, కాని అలా జరగలేదు. సంప్రదాయాలకు విరుద్ధంగా మంత్రుల తర్వాతే నాతో ప్రమాణం చేయించారు. నాకు ప్రధాన ప్రతిక్షనాయకుడి హోదా ఇవ్వకూడదనే నిర్ణయాన్ని మీరు ముందుగానే తీసుకున్నట్టు కనిపిస్తోంది' అని ఆ లేఖలో పేర్కొన్నారు.విపక్షంలో ఉన్నపార్టీల్లో ఎవరికి ఎక్కువ సంఖ్యాబలం ఉంటే వారికి ప్రధాన ప్రతిపక్ష హోదా ఇవ్వాలని చట్టం చెప్తోందని పేర్కొన్నారు. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ఎన్నికలకు ముందే పొత్తుపెట్టుకుని, సంకీర్ణ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం వల్ల విపక్షంలో ఉన్న ఏకైక పార్టీ వైసీపీ అని తెలిపారు. కానీ జూన్ 21న జరిగిన ప్రమాణస్వీకార కార్యక్రమాన్ని చూస్తే వైసీపీని ప్రధాన ప్రతిపక్షంగా గుర్తించడంలో కానీ, ఆ పార్టీ శాసనసభా పక్ష నాయకుడిగా తనను ప్రతిపక్ష నాయకుడిగా గుర్తించడంలోకానీ మీ ఉద్దేశాలేంటో బయటపడ్డాయని పేర్కొన్నారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో వైయస్సార్సీపీ 40శాతం ఓట్లను సాధించిందని, ప్రజా సంబంధిత అంశాలపై అసెంబ్లీలో ప్రజల తరఫున ప్రాతినిధ్యం వహించాల్సిన బాధ్యత తమపై ఉందని తెలిపారు. ప్రభుత్వం, స్పీకర్ శత్రుత్వ వైఖరిని ప్రదర్శిస్తున్న నేపథ్యలో మా పార్టీకి ప్రధాన ప్రతిపక్ష హోదా ఇకవేళ ఇవ్వకుంటే అసెంబ్లీ కార్యకలాపాల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని కట్టడిచేస్తున్నట్టే అవుతుందన్నారు. వైయస్సార్సీపీకి ప్రధాన ప్రతిపక్ష హోదా ఇవ్వడం వల్ల అసెంబ్లీలో ప్రతిక్ష నాయకుడికి తగిన సమయం లభిస్తుందని, దీనివల్ల ప్రజా సంబంధిత అంశాలను సభ దృష్టికి బలంగా తీసుకురాగలుగుతారని పేర్కొన్నారు. ఇలాంటి పరిస్థితి లేకపోతే అసెంబ్లీలో గణనీయమైన సీట్లు సాధించిన అధికార కూటమి గొంతు మాత్రమే వినిపిస్తుంది కాని, వివిధ అంశాల్లో బలమైన చర్చలు జరిగే అవకాశం కనిపించదని అన్నారు. అసెంబ్లీ సీట్లలో 10శాతం సీట్లు రానందున వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శాసనసభాపక్షానికి ప్రధాన ప్రతిపక్ష హోదా రాదనే చర్చ జరుగుతోందన్న జగన్.. ఆర్టికల్-208 కింద ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ నోటిఫై చేసిన సభా ప్రవర్తనా నియమావళిలో ఫలానా సంఖ్యలో సీట్లు వస్తేనే ప్రధాన ప్రతిపక్షంగా గుర్తించాలనే విషయాన్ని ఎక్కడా చెప్పలేదని తెలిపారు. ప్రజల తరఫున అసెంబ్లీలో గొంతు విప్పడానికి తగిన సమయం లభించాలనే ఉద్దేశంతో ఈలేఖ మీకు రాస్తున్నానని, అయితే ఇలాంటి పరిస్థితికి ఆస్కారం లేకుండా ఇప్పటికే అధికార కూటమి శతృత్వాన్ని ప్రదర్శిస్తోందని విమర్శించారు. 'నేను సభలో మాట్లాడాలనుకుంటే అది భారీ మెజార్టీ సాధించిన అధికార కూటమి దయమీద, నన్ను చచ్చేవరకూ కొట్టాలన్న స్పీకర్ గారి విచక్షణమీదే ఆధారపడి ఉంటుంది' అని పేర్కొన్నారు.

# కీలక నిర్ణయం..

కర్ణాటక (కర్ణాటక) ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. శాకాహారంతోపాటు చికెన్ (చికెన్), ఫిష్ కబాబ్స్ (ఫిష్ కబాబ్స్) తయారీల్లో కృత్రిమ రంగుల (కృత్రిమ రంగులు) వాడకాన్ని పూర్తిగా నిషేధించారు. ఈ మేరకు సోమవారం జారీ చేసింది. కృత్రిమ రంగుల వాడకం వల్ల ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఈ మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు రాష్ట్ర ఆరోగ్య మంత్రి దినేష్ గుండూరావు తెలిపారు.కృత్రిమ రంగులు శరీరానికి హానికరమని, ఇవి ఆరోగ్యానికి ప్రతికూల శక్తిని కలిగి ఉన్నాయని ఆయన అన్నారు. ప్రజల ఆరోగ్య దృష్టిలో ఉంచుకుని నిషేధం విధించినట్లు తెలిపారు. నిబంధనలను ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఏడేళ్లు జైలు శిక్ష, రూ.10 లక్షల జరిమానా సహా తీవ్రమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

### మంచూరియా, కాటన్ క్యాండీపై కర్ణాటకలో నిషేధం

కాగా, గోబీ మంచూరియా, కాటన్ క్యాండీ (పీచు మిఠాయి) విక్రయాలపై కూడా కర్ణాటక సర్కార్ ఇటీవలే నిషేధం విధించిన విషయం తెలిసిందే. ఆకర్షణీయంగా కనిపించడానికి ఈ పదార్థాల్లో కృత్రిమ ఫుడ్ కలర్స్‌ను వాడుతుండటమే ప్రదర్శన. రంగుల కోసం ఉపయోగించే రోడమైన్-బి అనే రసాయనం క్యాన్సర్ వంటి ప్రమాదకర రోగాలకు కారణమవుతున్నదని, అలాంటి విష పదార్థాన్ని గోబీ మంచూరియా, కాటన్ క్యాండీల్లో యథేచ్ఛగా వినియోగిస్తున్నారని కర్ణాటక ఆరోగ్య శాఖ మంత్రి దినేశ్ గుండురావు ఈ ఏడాది మార్చిలో నిర్వహించిన మీడియా సమావేశంలో పాల్గొన్నారు.'ఆరోగ్యశాఖ

# జగన్ మోడీ సైడేనా...?



అమరావతి,లోక్ సభ స్పీకర్ కి అనూహ్యంగా ఎన్నికలు వచ్చిపడ్డాయి. దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా తొలిసారిగా దేశ అత్యున్నత పార్లమెంట్ కి సంబంధించి సభాపతికి ఎన్నిక జరగబోతోంది. దాంతో ఎన్డీయే కూటమి నుంచి మాజీ స్పీకర్ ఓం బిర్లా ఉన్నారు. అలాగే ఇండియా కూటమి నుంచి కేరళకు చెందిన కేంద్ర మాజీ మంత్రి కె సురేష్ ఉన్నారు.ఇండియా కూటమికి 232 మంది ఎంపీల బలం ఉంటే ఎన్డీయేకు 290కి పైగా ఎంపీల బలం ఉంది. అయితే న్యూట్రల్ గా ఉన్న పార్టీలు ఈ ఎన్నికల్లో ఎటు వైపు అన్న చర్చ ముందుకు వస్తోంది. వైసీపీ న్యూట్రల్ గా ఉంది. అటు ఎన్డీయే స్టాండ్ కానీ ఇటు ఇండియా స్టాండ్ కానీ తీసుకోకుండా ఉంది.లోక్ సభలో ఎన్డీయేకు నలుగురు ఎంపీల బలం ఉంది. హోరా హోరీగా సాగే ఈ పోరులో ఇండియా కూటమి న్యూట్రల్ పార్టీల మీద ఆశలు పెట్టుకుంది. అదే విధంగా బీజేపీ సొంత బలం 240 అనే చూస్తోంది. ఆ మిగిలిన ఓట్లు ఎటు నుంచి ఎటు అయినా మారుతాయని ఆశిస్తోంది.స్పీకర్ పదవికి తీసుకుంటే టీడీపీకి మోజు ఉంది. అలాగే జేడీయూ కూడా కోరింది. కానీ వీరిని కాదని తమ వారికే బీజేపీ చాన్స్ ఇచ్చింది. దాంతో ఎన్డీయే మిత్రులలో అసంతృప్తి ఏమైనా ఉండొచ్చు అని భావిస్తోంది. అయితే ఇంత తొందరగా ఎన్డీయే కూటమి మిత్రులు బయట పడకపోవచ్చు.అయితే ఇండియా కూటమి ఆశించినట్లుగా ఒడిషా నుంచి బిజూ జనతాదళ్ కి ఉన్న ఏకైక ఎంపీ, అలాగే వైసీపీల మద్దతు మరికొన్ని చిన్న పార్టీలను నమ్ముకుంది. స్పీకర్ ఎన్నికల్లో గెలవడానికే ఇండియా కూటమి చూస్తుంది. ఒక వేళ కాకపోయినా తనకు వచ్చే ఓట్ల నంబర్ ని ముందుంచి మోడీ సర్కార్ ని భయపెట్టడానికి చూస్తుంది.రానున్న రోజులలో స్ట్రాంగ్ అపోజిషన్ గా ఉండడానికి చూస్తుంది. ఈ క్రమంలో ఏ చిన్న అవకాశాన్ని వదులుకోరాదని ఇండియా కూటమి చూస్తుంది. మరి వైసీపీ పొలిటికల్ స్టాండ్ ఏంటి అన్నది చూడాలి. ఏపీలో ఎన్డీయే కూటమి కట్టి జగన్ ని గద్దె దింపింది బీజేపీ. ఇపుడు అందులో టీడీపీ జనసేన ఉన్నాయి.ఆ పార్టీతో పాటుగా ఎన్డీయే కూటమికి వైసీపీ మద్దతు ఇస్తుందా అన్నది ఒక ప్రశ్న. అలా వీలు కాకపోతే ఇండియా కూటమికి మద్దతుగా నిలుస్తుందా అంటే అసలు చెప్పలేని పరిస్థితి. వైసీపీ అయితే ఈ రెండూ కాకుండా మరో మార్గం ఎంచుకునే వీలు ఉంది అని అంటున్నారు.అదేంటి అంటే ఓటు వేయకుండా మౌనంగా ఉండిపోవడం. అలా చేసినా ఇండైరెక్ట్ గా ఎన్డీయే కూటమికే లాభం. అయినా సరే డైరెక్ట్ గా టీడీపీ జనసేన ఉన్న ఎన్డీయే కూటమికి మద్దతు ఇవ్వకుండా ఈ రూటే బెటర్ అని వైసీపీ అనుకుంటే మాత్రం ఇండియా కూటమిని నిరాశే. కానీ ఫ్యూచర్ పాలిటిక్స్ ని దృష్టిలో ఉంచుకుని వైసీపీ ఇదే చేస్తుందని అంటున్నారు.ఎందుకంటే ఇవాళ ఉన్న రాజకీయం రేపు ఉండకపోవచ్చు. అందువల్ల ఎన్డీయేకు దూరంగా కాకుండా దగ్గర కాకుండా వైసీపీ తన వైఖరిని స్పీకర్ ఎన్నిక వేళ బయటపెట్టవచ్చు అని అంటున్నారు. చూడాలి మరి ఏమి జరుగుతుందో.

# ద్విముఖ వ్యూహం! బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ ఎత్తుగడ

హైదరాబాద్, ఎమ్మెల్యేలు వరుసగా పార్టీని వీడుతుండటంతో గులాబీ దళం అప్రమత్తమైంది. ఇప్పటికే కండువా మార్చిన నేతలపై చర్యలకు సిద్ధమవుతు ండటంతో పాటు ఆయా ఎమ్మెల్యేలకు నిరసన తగిలేలా ఆందోళనలకు సిద్ధం అవుతుంది. అవకాశవాద రాజకీయ నాయకులపై, పార్టీ మారిన ఎమ్మెల్యేలపై ప్రజల్లో గొంతెత్తి పోరాటం చేయాలని నిర్ణయించారు. ఇందుకు సంబంధించి మంగళవారం ఎర్రవల్లి లోని వ్యవసాయ క్షేత్రంలో పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ఎమ్మెల్యేలతో అత్యవసర సమావేశం నిర్వహించారు. పార్టీ మారిన నేతలను ప్రజల్లో తిరగనీయవద్దంటూ పిలుపునిచ్చారు. ఆ దిశగా కార్యకర్తలను అప్రమత్తం చేయాలని, వారి సహకారంతో క్షేత్రస్థాయిలో కార్యాచరణ ప్రణాళికను అమలు చేయాలని సూచించారు.

ఫిరాయింపులపై న్యాయపోరాటం..

భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావుతో మొదలైన ఫిరాయింపుల పర్వం కొనసాగుతూనే ఉంది. రెండు రోజుల క్రితం జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ పార్టీని వీడటంతో బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేల సంఖ్య ఐదుకు చేరింది. ఈ ఇద్దరితో పాటు దానం నాగేందర్, కడియం శ్రీహరి, పోచారం శ్రీనివాస్ రెడ్డి గులాబీ కండువా మార్చి అధికార పార్టీ కండువా కప్పుకున్నారు. ఒక్కరితో మొదలైన ఫిరాయింపులు ఐదుకు చేరాయి. ఈ విషయంలో కాంగ్రెస్ తీరును ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు సిద్ధమైంది బీఆర్ఎస్. పార్టీ ఫిరాయింపులపై రాహుల్ గాంధీ గతంలో చేసిన వ్యాఖ్యలు, కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టిన అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని నిర్ణయించింది. కొన్ని రాష్ట్రాల్లో కాంగ్రెస్ నుంచి వేరే పార్టీలకు వెళ్లిన ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్



చేస్తోంది ఆ పార్టీ.

కాంగ్రెస్‌ను నిలదీసే సన్నాహాలు

మీ పార్టీ వీడితే చర్యలకు పట్టుబడుతున్నారు.. ఒక రాష్ట్రానికి ఒక రూల్ ఉంటుంది? మరో రాష్ట్రానికి మరో రూల్ ఉంటుందా? అని కాంగ్రెస్‌ను నిలదీసేందుకు సిద్ధమైంది బీఆర్ఎస్. మరోవైపు ఎమ్మెల్యేలు పార్టీ మారిన నియోజకవర్గాల్లో కొత్త ఇన్‌ఛార్జ్‌ను నియమించడంతో పాటు క్యాడర్ చేజారకుండా కసరత్తు చేస్తోంది. పార్టీలో కమిటీలు వేయాలని నిర్ణయించింది. మరోవైపు న్యాయపోరాటానికి సైతం సిద్ధమవుతోంది. ఎమ్మెల్యేలు పార్టీ వీడిన నియోజకవర్గాల్లో కిందిస్థాయి క్యాడర్‌తో అధినేత కేసీఆర్నే నేరుగా ఫోన్‌లో మాట్లాడుతున్నారు.

# ఏపీలో అక్కడ మాత్రం పాలన అంత ఈజీ కాదా..?

అమరావతి,రాష్ట్రంలో ఏడు నగరపాలక సంస్థలు ఉన్నాయి. వీటికి ఇంకా.. మరో రెండేళ్ల పాటు కాల పరిమితి ఉంది. ఈ రెండు సంవత్సరాలు.. పాలనను నెట్టుకురావాలి. అయితే.. ఇది అంత ఈజీనేనా? అనేది ప్రశ్న. ఎందుకంటే.. ఈ ఏడు కార్పొరేషన్లలోనూ.. వైసీపీ నేతలే ఉన్నారు. గత ఎన్నికల్లో గుండుగుత్తగా కార్పొరే షన్లను వైసీపీ కైవసం చేసుకుంది. వైసీపీ పాలన ఉన్నన్నాళ్లు కొంత వరకు బాగానే నడిచాయి. కానీ, ఇప్పుడు కూటమి సర్కారు వచ్చింది. నిధుల వ్యవహారం ప్రశ్నగా మారింది.దీనికితోడు.. వైసీపీ హయాంలో కార్పొరేషన్లలో కొందరు కార్పొరేటర్లే కాంట్రాక్టులు తీసుకున్నారు. కాలువల నిర్మాణం.. చిన్నపాటి రహదారుల మరమ్మతులు, నిర్మాణం, కార్పొరేషన్‌కు సంబంధించి చెత్త డంపింగ్ వంటి వి వారే చేసుకున్నారు. తొలి రెండేళ్లు నిధులు వచ్చేసినా.. ఎన్నికలకు ముందు చివరి ఆరు మాసా ల్లో నిధులు విడుదల కాక.. కార్పొరేషన్ల నుంచి వీరికి సొమ్ములు చేజిక్కలేదు. దీంతో ఇప్పుడు సర్కారుపై నే ఆధారపడాల్సి వచ్చింది.కానీ, కూటమి సర్కారు ఏమేరకు సహకరిస్తుందనేది ప్రశ్న. దీంతో ఇప్పుడు కార్పొరేషన్లలో కుదుపులు వస్తున్నాయి. మీకు మేం సహకరిస్తాం.. మాకు మీరు సహకరించండి! అంటూ.. కార్పొరేటర్లు.. ఎమ్మెల్యేల కు అత్యంత రహస్యంగా సమాచారం పంపుతున్నారు. ప్రస్తుతం ఇది ప్రతిపాదన దశలో ఉంది. అయితే.. సహకరించడం కాదు.. అసలు మీరు కండువాలే మార్చేసుకోవాలని.. విజయవాడ నగర పాలక సంస్థలో అయితే.. ఒత్తిడి పెరిగినట్టు తెలుస్తోంది.



ఒకవైపు పనులు చేసినందుకు నిధులు కావాలి. మరో వైపు రెండేళ్లు నెట్టుకు రావాలి. ఈ నేపథ్యానికి తోడు వైసీపీ పూర్తిగా బరస్ట్ అయిపోయింది. ఈ నేపథ్యంలో పార్టీ మారిపోయినా.. ఆశ్చర్యం లేదన్నట్టుగా ఉంది పరిస్థితి. ఈ పరిస్థితి ఒక్క విజయవాడలోనే కాదు.. విశాఖ సహా అన్ని నగర పాలక సంస్థల్లోనూ కనిపిస్తోంది. అయితే..ఇప్పటికిప్పుడు వద్దని మంత్రి వర్గం నెంబర్ 3 గా ఉన్న కీలక నాయకుడు ఒకరు సూచించినట్టు తెలిసింది. ఇప్పటికిప్పుడు వారితో కండువాలు మార్పిస్తే.. బ్యాడ్ అవుతామని.. రెండు నెలలు వేచి ఉండాలన్న సూచనలు అందాయని సమాచారం. మరి తర్వాత.. ఏం జరుగుతుందో చూడాలి.

# లోక్‌సభలో జై పాలస్తీనా నినాదం...



హైదరాబాద్ ఎంపీ, ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ.. లోక్‌సభలో సంచలన వ్యాఖ్యలు చేశారు. తాజాగా ఆయన సభలో ఎంపీగా ప్రకారం చేశారు. ఈ సమయంలో ఆయన ప్రమాణ పత్రం చదివిన తర్వాత.. చివర్లో.. జై పాలస్తీనా- జై తెలంగాణ- నినాదాలు చేయడంతో లోక్‌సభ సభ్యులు ఉలిక్కిపడ్డారు. దీనిపై పెద్దరగడే చోటు చేసుకుంది. బీజేపీ సభ్యులు ఒక్కసారిగా తమ తమ స్థానాల్లో నుంచి లేచి నిలబడి.. అసదుద్దీన్ వ్యాఖ్యలను ఖండించడంతోపాటు సభకు, దేశానికి కూడా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. అయితే..బీజేపీ సభ్యుల వాదనలను ఒవైసీ పట్టించుకోకుండా.. తనస్థానంలోకి వెళ్లి కూర్చున్నారు. అయితే.. పార్లమెంటు నుంచి బయటకు వచ్చిన తర్వాత ఒవైసీ తన వ్యాఖ్యలను సమర్థించుకున్నారు. జై పాలస్తీనా అనడం సరైందేనని అన్నారు. ఇలా అంటే.. ఎవరికి ఎలాంటి ఇబ్బంది ఎందుకు రావాలని ప్రశ్నించారు. నాకు నచ్చిన విషయాన్ని ప్రస్తావించా. దీనిలో దేశానికి వచ్చిన భంగం ఏంటి? ఎవరో అభ్యంతరం చెప్పారని నేను మార్చుకోవాల్సిన అవసరం లేదు. ఎవరి అభ్యంతరాలు వారికి ఉంటాయి. వారి ఇష్టం. నాకు నచ్చింది. అని సమర్థించుకున్నారు. ఇదేసమయంలో మహాత్మా గాంధీ కూడా..పాలస్తీనా పై సానుకూలంగానే వ్యవహరించారని.. కావాలంటే ఇప్పుడు అభ్యంతరం చెబుతున్నవారు.. చరిత్ర తెలుసుకోవాలన్నారు. కాగా, అసదుద్దీన్ చేసిన వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగిస్తున్నట్టు ప్రొటెం స్పీకర్ భర్తృహరి మెహతా వెల్లడించారు.

పాద నమస్కారాలు!

పార్లమెంటు సంప్రదాయాలకు విరుద్ధంగా కొందరు వ్యవహరించడం కూడా.. తాజా సభలో కలకలం రేపింది. ప్రమాణం చేసిన సభ్యులు.. ప్రొటెం స్పీకర్‌కు గౌరవం ప్రకారం నమస్కరిస్తారు. అయితే.. తాజాగా మహారాష్ట్రకు చెందిన సుప్రియా సూలే, తమిళనాడుకు చెందిన కనిమొళి వంటి వారు ప్రమాణ స్వీకారం అనంతరం ప్రొటెం స్పీకర్ స్థానం వద్దకు వెళ్లి ఆయన పాదాలకు నమస్కరించారు. దీనిని ఆయన తీవ్రంగా తప్పుబట్టారు. సభ సంప్రదాయాల ప్రకారమే సభ్యులు నడుచుకోవాలని గట్టిగానే హెచ్చరించారు. వీటిని కూడా వీడియో రికార్డుల నుంచి తొలగించాలని ఆదేశిస్తున్నట్టు తెలిపారు.

# విశాఖపోర్టుకు అరుదైన ఘనత.. వాటి ఎగుమతుల్లో అగ్రస్థానం..




విశాఖ: మన విశాఖ పోర్ట్ అన్ని రంగాల్లో తన ప్రతిభను ప్రదర్శిస్తోంది. ఇటీవలనే ప్రపంచ బ్యాంక్ నిర్వహించిన పోర్టు పని తీరు సూచికలో విశాఖ పోర్టు 20వ స్థానంలో నిలిచింది. అదే విధంగా కంటైనర్ పోర్టు పని తీరు సూచీలో 19వ స్థానంలో నిలిచి మరో రెండు రికార్డుల్ని నెలకొల్పింది. కంటైనర్ పోర్టు పని తీరు సూచీలో తనకున్న విశేష అవకాశాల్ని అందిపుచ్చుకుని 2022లో ఉన్న 122వ స్థానం నుంచి ఏకంగా 103 స్థానాలు ఎగబాకి 19వ స్థానానికి చేరుకుంది.విశాఖపోర్టుకు అరుదైన ఘనత.. వాటి ఎగుమతుల్లో అగ్రస్థానం..మన విశాఖ పోర్ట్ అన్ని రంగాల్లో తన ప్రతిభను ప్రదర్శిస్తోంది. ఇటీవలనే ప్రపంచ బ్యాంక్ నిర్వహించిన పోర్టు పని తీరు సూచికలో విశాఖ పోర్టు 20వ స్థానంలో నిలిచింది. అదే విధంగా కంటైనర్ పోర్టు పని తీరు సూచీలో 19వ స్థానంలో నిలిచి మరో రెండు రికార్డుల్ని నెలకొల్పింది. కంటైనర్ పోర్టు పని తీరు సూచీలో తనకున్న విశేష అవకాశాల్ని అందిపుచ్చుకుని 2022లో ఉన్న 122వ స్థానం నుంచి ఏకంగా 103 స్థానాలు ఎగబాకి 19వ స్థానానికి చేరుకున్న మన విశాఖ పోర్ట్ తాజాగా మరో ఘనతను సాధించింది. 2023%-%24వ ఆర్థిక సంవత్సరంలో సరుకు రవాణాలో కూడా మెరుగైన పనితీరును కనబరిచి దేశంలోని మేజర్ పోర్టులలో 4వ స్థానంలో నిలిచింది మన విశాఖ పోర్ట్. 2024-25 ఆర్థిక సంవత్సరం మొదటి రెండు నెలల్లోనే సరుకు రవాణాలో 13.5 శాతం వృద్ధిని కనబరిచింది. ఈ ఘనత పట్ల కేంద్ర పోర్టులు, నౌక, జలరవాణా శాఖ సంతృప్తి వ్యక్తం చేసింది.

సముద్ర ఉత్పత్తుల రవాణాలో అగ్రగామి..

2023-24 వఆర్థిక సంవత్సరంలో రూ. 17,983.99 కోట్ల రూపాయల విలువ చేసే 3,14,199 టన్నుల సముద్ర ఉత్పత్తులను రవాణా చేసి దేశంలో నెంబర్ వన్ స్థానాన్ని దక్కించుకుంది విశాఖ పోర్టు. రెండో స్థానంలో రూ. 6,395.70 కోట్ల విలువైన 2,40,253 టన్నుల సముద్ర ఉత్పత్తులను రవాణా చేసి జవహర్‌లాల్ నెహ్రూ పోర్టు అథారిటీ కొనసాగుతూ ఉండగా రూ. 6,120 కోట్ల విలువైన 1,81,400 టన్నుల సముద్ర ఉత్పత్తులను రవాణా చేసి కొచ్చిన్ పోర్టు మూడో స్థానంతో ముందుకు వెళ్తోంది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో మొత్తం దేశం లో రూ. 60,523.89 కోట్ల విలువైన 17,81,602 టన్నుల సముద్ర ఉత్పత్తులను ఎగుమతి చేసి సరికొత్త రికార్డు సృష్టించగా, ప్రధాన ఎగుమతి గమ్యస్థానాల్లో, విదేశీ డిమాండ్‌లో సవాళ్లు ఎదురైనా అధిగమించి భారత్ సరికొత్త రికార్డులను నెలకొల్పింది. 132 దేశాలకు సముద్ర ఉత్పత్తులను ఎగుమతి చేసి తన ప్రతిష్టను పెంచుకుంది ఇండియా.

ఎగుమతులలో రొయ్యలదే ప్రధాన పాత్ర..

సరకు రవాణాలో విశాఖ పోర్టు నంబర్ 1 గా నిలవడం వెనుక ఆంధ్రప్రదేశ్‌లో దినదినాభివృద్ధి చెందుతున్న ఆక్వాకల్చర్ పరిశ్రమ కృషి ప్రధాన పాత్ర పోషించింది. వనామి రకం రొయ్యలు అధిక ఉత్పత్తి, ఒడిశా సముద్ర ఉత్పత్తులను విశాఖ పోర్టు నుంచి ఎగుమతి చేయడం వంటి అంశాలు విశాఖ పోర్టును ప్రగతిపథంలో నిలపినట్టు పోర్ట్ అథారిటీ వర్గాలు స్పష్టం చేశాయి.

# హామీల అమలులో బిజెపి వెనకడుగు

న్యూఢిల్లీ,ప్రజలు సంపూర్ణ సాధికరాత సాధించేలా దేశంలో పథకాలు అమలు కావడం లేదు. నిరుద్యోగ సమస్య రోజురోజుకు పెరుగుతోంది. ఆరోగ్యం అందని ద్రాక్షగా మారింది. విద్య విలాస వస్తువుగా మారింది. ఇలాంటి అసమానతలను రూపుమాపేందుకు పాలకులు చిత్తశుద్ధితో కృషి చేయాలి. ఆనాటి పాలకుల దూరదృష్టి లోపం కారణంగా మనకు వారసత్వంగా వచ్చిన సకల అవలక్షణాలు ప్రజలను ఇంకా దరిద్రంలోనే ముంచెత్తుతున్న వేళ పాలకులు గతాన్ని నెమరేసుకుని ముందుకు సాగాల్సిన వేళ ఇది. దేశంలో ఇప్పటికీ సరైన ప్రజారోగ్య వ్యవస్థ లేదు. వ్యవసాయరంగం కుంగి కృశించిపోతోంది. రైతులు బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. ఆహార ధాన్యాలకు మద్దతు ధరలు అందడం లేదు. విద్య మిధ్యగా మారింది. ఉద్యోగాల కల్పన అంతంత మాత్రంగానే ఉంది. ఈ అసమానతల తొలగింపునకు రాజకీయ సంకల్పం బలంగా ఉండాలి. ధనరాజకీయాలను మార్చాల్సిన అవసరం ఉంది. రాజకీయాల్లో నిజాయితీపరులు రావాలి. దేశమంటే అంకితభావం ఉన్న వారి చేతుల్లో పాలన ఉండాలి. అప్పుడే మనం మారుతాం. డబ్బుతో ఓట్లు కొనుగోలు చేసే సంస్కృతికి చరమగీతం పాడకపోతే పెనుముప్పు రాగలదని ప్రజలు కూడా గుర్తించాలి. అప్పటి వరకు గణతంత్రాలు ఎన్నయినా మార్పు రాదు. మోడీ అధికారంలోకి వచ్చిన తరవాత ఈ పదేదేళ్లలో ఇచ్చిన హామీలను అమలు చేసే సంకల్పం లోపించింది. ప్రధానంగా ధరల పెరగుదల విషయంలో పట్టింపు లేకుండా పోయాయి. ఆహారధాన్యాలు ఉత్పత్తి అవుతున్నా వాటికి ధరలు దక్కడం లేదు. గోదాముల్లో ధాన్యం మగ్గుతున్నా బయటకు రావడం లేదు. అలాగే దిగుమతులు కూడా తగ్గడం లేదు. కాంగ్రెస్ తరహా రాజకీయాలు చేస్తున్నారే తప్ప ఆదర్శ రాజకీయాలకు పెట్టింది పేరయిన బిజెపి ఇప్పుడా ముసుగు నుంచి బయటపడింది. ఇటీవలి పరిణామాలు కుటిల రాజకీయాలకు పరాకాష్టగా చెప్పుకోవాలి. బిజెపి లాంటి పార్టీ ఇలాంటి రాజకీయాలు చేయడం వల్ల సహజంగానే దానికున్న ఇమేజ్ కాస్తా కరిగిపోయేలా చేసింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రతిష్ఠ మసకబారినా, ప్రధానంగా బిజెపికి రాజకీయాలకు చెరగని మచ్చని తెచ్చి పెట్టాయి. అవినీతి రహితంగా సాగుతుందన్న ప్రచారం ఊదర గొడుతున్నారు. మూడోసారి పగ్గాలు చేపట్టిన మోడీ క్షేత్రస్థాయిలో ప్రజల ఇక్కట్లను గుర్తించి పాలన సాగించాల్సి ఉంది. అవినీతి లేకున్నా అక్రమ రాజకీయాలు సాగుతూనే ఉన్నాయి. అయితే కాంగ్రెస్ తరహా రాజకీయాలకు పెద్ద ఎత్తున తెరతీసారు. తన వ్యక్తిగత ప్రతిష్టను పెంచుకునేలా చేసుకుంటున్నారు. పాలనలో మాత్రం అంతగా దూసుకుని పోవడం లేదు. జిఎస్టీ భారాలతో ప్రజలకున్న ఆశలు అడియాశల య్యాయి. అమిత్‌షా, మోడీ ద్వయం తమ కనుసన్నల్లో పార్టీ వ్యవహారాలను నడుపుతున్నారు. కాంగ్రెస్ విముక్త భారత్ లక్ష్యంగా చేస్తున్న రాజకీయాలు ఒక్కోసారి వెగటుగా ఉంటాయనడానికి ఇటీవలి పరిణామాలు,ఫలితాలు ఉదాహరణగా చెప్పుకోవాలి. కాంగ్రెస్ పార్టీని దెబ్బతీసే క్రమంలో చేస్తున్న పనులన్నీ దేశహితం కోసమేనని సరిపెట్టుకోలేం. గవర్నర్ వ్యవస్థ అభాసుపాలవుతోంది. మిగతా నాయకులకు, మిగతా పార్టీలకు, భారతీయ జనతా పార్టీకి చెందిన మోదీ,షాలకు కూడా తేడా లేదని ప్రజలు




గుర్తించారు. ఈ క్రమంలోనే తప్పటడుగులు వేస్తున్నారని గుర్తించి ప్రజలు ఒకింత హెచ్చరిక చేశారు. దేశమంతటా అన్ని రాష్ట్రాలలో భారతీయ జనతాపార్టీ పతాకం రెపరెపలాడాలన్నది ఈ ఇరువురి నాయకుల కోరిక! కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు నీతి వాక్యాలు వల్లె వేస్తోంది గానీ దేశ రాజకీయాలు ఇవ్వాళ ఇంతలా భ్రష్టు పట్టిపోవడానికి ఆ పార్టీనే ప్రధాన కారణం. గతంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వం కూడా అనేక అడ్డదారులు తొక్కింది. రాష్ట్రాలలో అధికారం నిలబెట్టుకోవడం కోసం లేదా అధికారంలో ఉన్న ఇతర పార్టీల ప్రభుత్వాలను కూల్చడం కోసం కాంగ్రెస్ పార్టీ చేయని అరాచకం లేదు. ప్రస్తుత ప్రధాని నరేంద్ర మోదీ ఆ తరహా రాజకీయాలనే నడుపుతున్నారు. పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించడంలో గానీ, ప్రభుత్వ ఏజెన్సీలను దుర్వినియోగం చేయడంలో గానీ కాంగ్రెస్ ఎప్పుడూ ముందుండేది. ఇప్పుడు అదే పంథాను బిజెపి అనుసరిస్తోంది. మొత్తంగా బిజెపి కాంగ్రెస్‌కన్నా భిన్నం కాదని తేలిపోయింది. ఈ క్రమంలో మోడీ తన పాలనా విధానాలను మార్చుకుని ముందుకు సాగాల్సి ఉంది.

## అమరావతికి మహిళల విరాళం

చిత్తూరు,రాజధాని అమరావతి నిర్మాణం కోసం చిత్తూరు జిల్లా స్వయం సహాయక సంఘాల మహిళల తరఫున రూ.4.50 కోట్ల మెగా చెక్కు ను ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కు అందజేసారు. చిత్తూరు జిల్లా నుండి గ్రామీణ పట్టణ స్వయం సహాయక సంఘాల మహిళలైన గాయత్రీ, సుకన్య లు మాట్లాడుతూ.. ఈ రోజు ఇంత ఆనందంగా ఉన్నామంటే డ్వాక్రా మహిళల కోసం 25 సంవత్సరాల ముందు ముఖ్యమంత్రి గారు వేసిన విత్తనం మహా వృక్షమై ఆ వృక్షం క్రింద ఎన్నో లక్షల కుటుంబాలు శ్వాస తీసుకుంటున్నాయన్నారు.ఆ ఆనందాన్ని మీతో పంచుకుంటూ రాజధాని అమరావతి కోసం మా ఉడతా భక్తి సహాయంగా చిత్తూరు జిల్లాకు సంబంధించి గ్రామీణ పట్టణ స్వయం సహాయక సంఘాలు 4 లక్షల 30 వేల మంది మహిళల నుండి రాజధాని అమరావతి కోసం విరాళంగా రూ. 4.5 కోట్ల రూపాయలు మెగా చెక్కును రాష్ట్ర ముఖ్యమంత్రి గారికి అందజేశారు.

# కాంగ్రెస్ గూటికి గూడెం మహిపాల్ రెడ్డి

హైదరాబాద్,బీఆర్ఎస్ కు వరుసగా షాకులమీద షాకులు తగులుతున్నాయి. ఇటీవలే బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కాంగ్రెస్ లో చేరగా.. లేటెస్ట్ గా పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కాంగ్రెస్ చేరేందుకు సిద్ధమయ్యారు. సీఎం రేవంత్ వెంట ఢిల్లీ వెళ్లిన మహిపాల్ రెడ్డి ఏఐసీసీ పెద్దల సమక్షంలో కాంగ్రెస్ లో చేరనున్నారు. ఎన్నికల ముందు ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్ రావు కాంగ్రెస్ కండువా కప్పుకోగా.. ఎన్నికల ఫలితాల తర్వాత పోచారం, సంజయ్ కుమార్ పార్టీలో చేరారు. గూడెం మహిపాల్ కాంగ్రెస్ లో చేరితే బీఆర్ఎస్ ను వీడిన ఎమ్మెల్యేల సంఖ్య 6 కు చేరుతుంది.ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి, ఆయన సోదరుడు మధుసూదన్‌రెడ్డి ఇండ్లు, ఆఫీసుల్లో ఇ టీవల ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) అధికారులు దాడులుచేశారు. అక్రమ మైనింగ్‌తో రూ.300 కోట్లు కూడబెట్టారని గుర్తించినట్టు తెలిపారు. ప్రభుత్వానికి రాయల్టీ రూపంలో చెల్లించాల్సిన మరో రూ. 39.08 కోట్లు ఎగవేసినట్టు వెల్లడించారు.

Printed, Published and Owned by UPPUGALLA SANTHOSH KUMAR H.NO. 10-19/286/1, RAVINDRA NAGAR COLONY, NAGARAM VILLAGE, KEESERA MANDAL, DIST.RANGA REDDY, PIN -500083, TELANGANA, Printed at SRI SAI GRAPHICS 9-52/3, ROAD NO.8, S.V.NAGAR, NAGARAM KEESARA, DIST. RANGA REDDY, PIN -500083, TELANGANA . RNI No : TELTEL/2015/66279 Editor : UPPUGALLA SANTHOSH KUMAR Cell : +918247019090. Email : agranetha@gmail.com